Regd. No. H/NL 18

సచిత్ర 40 పైసలు

శుక్రవారం 19-7-74

**హెల్‌విటాల్**

నరముల పటుత్వము, రక్తపుష్టి శీఘ్రశక్తి కలిగింది నూతనతేజస్సు నొసంగును.

220 మి. లీ. రూ 6-50 లు
450 మి. లీ. రూ 12-00 లు

అన్ని మందుషాపులలోను దొరకును కోరినవారికి కేటలాగు ఉచితం.

వి. యస్. ఫార్మా
రాయాజీవీధి, నెల్లూరు.

# శ్రీకాళహస్తి

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 46 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 29

శ్రీ వెంకటతిరుమల
ఫైనాన్స్ కార్పొరేషన్
నెల్లూరు-2.
22-7-74 మ. 3-30గం.
ప్రథమ డ్రా
శ్రీ పాండురంగ అన్నదాన
సమాజమున జరుగును.
ఇట్లు,
భాగస్థులు.

# పి. వి. కి ఏ పదవి?

## గవర్నరు ఆయనకు ఇష్టం లేదు-
## కాంగ్రెస్ అధ్యక్షుడవుతాడా?

ఆంధ్యోద్యమానికి రాజకీయంగా బలిష్ఠమైన శ్రీ పి. వి. నరసింహారావు ఇంకా నిరుద్యోగిగానే వున్నాడు. కేంద్రమంత్రిత్వ మన్నారు, అదన్నారు ఇదన్నారు; ఆఖరుకు ఇంతవరకు ఏమిలేదు పి. వి. కి పదవి ఇవ్వనుండియు అక్కసుగా చెప్పేమాటకాదు ఇది; కేంద్రనాయకుల న్యాయదృష్టి ఏ విధంగావుందో తెలియజేయడానికే. ప్రధానిగాని, మరొకరుగాని - వారి వైఖరి ఎంత నిర్దారంగా, వివరితంగా వున్నదంటే వారి మాటనిని సమైక్యతావాదులుగా నానా యాతనలనుభవించినవారు వెనుకకు నెట్టబడ్డారు; రాష్ట్రాన్ని అరాజకంపాలు గావించినవారు, కేంద్రనాయకత్వాన్ని బండ



బూతులు తిట్టినవారు, దిక్కరించినవారు, కపటనాటకాలాడినవారు తాలివరుసలో పదవులతో పూజింపబడినారు. అటువంటి నాయకత్వానికి గౌరవంఏముంటుంది? విద్యాసం ఏముంటుంది? భవిష్యత్తులో వారిని నమ్మేదెవరు?

పి. వి. నరసింహారావుకు కేంద్ర మంత్రిత్వం రాదనేది ఖచ్చితంగా తేలిపోయింది. ఇక ఏ పదవి యిస్తారు అనేది వూహాగానాలలోవుంది. ఒరిస్సా గవర్నరుగావున్న శ్రీ బెజ్జి ఉపరాష్ట్రపతి కాబోతాడనేది దాదాపు నిర్ధారణైపోయింది. భాళీ అయ్యే ఆ ఆస్థానం పి. వి. కి ఇవ్వబడవచ్చుననేవదంతులు రాజధానిలో బ్రహ్మాండంగా వ్యాపించాయి. హైదరాబాదునుండి వెలువడే బాక ఇంగ్లీషు దినపత్రిక పి. వి. ఒరిస్సా గవర్నరుగా నియమింపబడబోతున్నాడని, ఢిల్లీలో అందుకు అంగీకరించి వచ్చాడని ప్రకటించింది. ఆవార్త రాజకీయ వర్గాలలో కొంత సంచలనాన్నే కల్గించింది. ఆవార్త వెలువడిన తర్వాత పి. వి. ఒలిఫోఆ మోతమ్మోగిపోయినట్లుంది. కాని పి. వి. ఆవార్త యథార్థంకాదని చెప్పినట్లు తెలిసింది. ఢిల్లీలో తాను అంగీకరించివచ్చినన్నదికూడా సత్యంకాదని చెప్పాడట.

పి. వి. మొదటినుండి గవర్నరుగిరికి యిష్టపడడంలేదు. రాజకీయాల నుండి రిటైరయ్యే మునలిముతక, సేవచేసివాళ్ళు; విశ్రాంతిగా సుఖంగా సేవకీవితాన్ని గడపదలచినవారికి గవర్నరుపదవి అనే అభిప్రాయం ఒకటుంది. పి. వి. అలాంటివాడు. ఆయన కు వయస్సుమీరలేదు, వత్తాసుకు తరగలేదు; శక్తికుగ్గలేదు; ఆవసత్వాలుడగలేదు; ఆశలు అడుగంటలేదు. అటువంటి పి. వి. కి గవర్నరుపదవి ఏమిటి అనేది ఆవర్గంవారి మాట. రాజకీయాలలో

—కారవ శివ మేఖిలి

## రంగారావువంటి నటుడు లేడు; ఇకరాడు!

ఏపాత్రకైనా ప్రాణప్రతిష్ఠచేయగల మహానటుడ్ని కోల్పోయాము ఎస్వి రంగారావు నటుడుకాదు, కళాకారుడు. సజీవ పాపకల్పన చేయగల్గిన మహా శిల్పియన. అంతటికళామూర్తి లేడు, ఇకరాడు.

'లంగారుపాప' ఒక్కటిచాలు రంగారావు కళాతీవితాన్ని సార్థకం చేసేందుకు. దుర్యోధన, రావణాసుర, మహత్కర, కీచకాదిపాత్రలను ఎవ్వరైనా మనం రంగారావు రూపంలోనే వూహించుకుంటాము. భారతదేశంలో అయనతో తులతూగగల కళాకారుడు స్వర్గీయ పృథ్వీరాజ్‌కపూర్ ఒక్కడే.

రంగారావు లేనిలోపం తెలుగు ప్రేక్షకులకి ఎప్పుడూ వుంటుంది. ఆ యశస్వికి మా జోహార్లు!

ప్రారంభం

జియాజీరావ్ కాటన్ మిల్స్, బిర్లానగర్ వారి

JIYAJEE FABRICS

జియాజీ షూటింగ్, షర్టింగ్

మిల్సు అప్రూవ్డ్ విక్రయకేంద్రము

'టియారా'

(స్త్రీలకు ప్రత్యేక సెక్షన్)

గౌ॥ శ్రీ ఐ. పుల్లన్న, IPS

సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, నెల్లూరు. గారిచే

24-7-74 తేది

ఉదయం 10-59-11-05 గంటలకు 16/57, ట్రంకురోడ్డు, నెల్లూరునందు ప్రారంభించబడును.

డి. సి. యం. అప్రూవ్డ్ షో రూం అభినందనలతో.

భాగస్థులు
టియారా

## కోడె కనబడుటలేదు

కోడెను దాటతోలుకొని పోయినారు.

కొడవలూరు పోలీసులైను పడమర ప్రక్కయుండు మా పశువుల కొట్టాంలో కట్టివేయుంటు దక్కటి తానెతు కొమ్ములు కలిగి సల్లటి కాలెం పొట్ట తెలుపుగలిగి, 3 మూరలూ పెత్తెడు యెత్తు గలిగి, బొడ్డు పొడవుగల వంద్లు ఉన్నివేసిన ముదురు కోడెను జులై 11 తేది రాత్రి 12 గంటల లోపల పగ్గాతోటి విప్పుకొనిపోయినారు. ఆచూకి తెలిపినవారికి రూ 100 బహుమతి యివ్వబడును.

పాలచర్ల రామిరెడ్డి,
నార్తురాజుపాళెం-కోవూరుతాలూకా.

## రామకృష్ణ ఫైనాన్సు కార్పొరేషన్

స్టోకహవుస్‌పేట నెల్లూరు.

S. B. 14 వ డ్రా
**11-7-74 తేది**

బహుమతి రూ 100 లెఖను

1) నెం 4 మెంటా పుష్పలత, పాతజీవరాయిపల్లి.
2) నెం 42 అమరా వెంకటరమణయ్య, బుచ్చిరెడ్డిపాళెం.

R. S. B. 44 వ డ్రా
**16-7-74 తేది**

బహుమతి రూ 300 లెఖను

1) 737 పాదర్తి లక్ష్మీకాంతమ్మ-నెల్లూరు
2) 1249 కాళంగి శేషగిరిరావు - నెల్లూరు
3) 547 పోలేటి వెంకట నాగేశ్వరరావు, నెల్లూరు
4) 1063 ఆలపాటి విజయకుమార్, సూళూరుపేట
5) 1173 అమరా కొండలరావు, S/O వెంకటసుబ్బయ్య-నెల్లూరు

మేనేజింగు పార్టనర్,
**ఏ. సూర్యనారాయణ.**

## ప్రకటన

ఇందుమూలముగ యావన్మంది కిని తెలియ జేయడ మేమనగా– శ్రీ అమరా శేషయ్య కుమారుడు శ్రీ కొండయ్య, వారి తాలూకు నెల్లూరు దిన్నెబజారులో తూర్పు శ్రేణిలో వున్న వార్డునెం 13 డోరు నెం 399, 400 గల కొట్టులో ఉత్తరపు పార్శ్వమున వుండుకొన్న సగముకొట్టు నాకు బాడుగకు తే 15-6-1974 ది ఇచ్చి సదరు ఉత్తరపు సగభాగము ఆదినమే నా స్వాధీనము చేసినారు. ఆదినముమొదలు సదరు కొట్టులోని సగభాగం, లోగా 15-6-74 తెది మేయిద్దరము వ్రాసుకొన్న బాడుగ అగ్రిమెంటు ద్వారా నా హక్కు అనుభవములో వున్నది. సదరు కొండయ్యగారు, ఈమధ్య దురుద్దేశ్యముతో సదరు కొట్టును ఇతరులకు విక్రయించుటకుగాని, లేక ఇతరులకు బాడుగకు ఇచ్చుటకుగాని ప్రయత్నము చేయుచున్నాడని నాకు తెలియ వచ్చినది. కావున సదరు కొట్టు ఉత్తరపు సగభాగమునుగురించి, ఎవ్వరైనను ఏరీతి విక్రయ, బాడుగ అగ్రిమెంట్లు వగైరాలు సదరు అమరా కొండయ్యగారితో చేసి కొన్నయెడల అట్టిచర్యలు చట్టరీతిగాచెల్లవు. నన్ను ఏవిధముగాగాని బద్ధవిరుద్ధులవు కావున అట్టిచర్యలు ఎవ్వరుచేసిననూ, అట్టి చర్యలద్వారా కలుగు కష్టనష్టములకు వారే బాధ్యులు అగుదురు.

**గోనుగుంట నాగేశ్వరరావు**
11/86, దొర్నాడులవారివీధి,
సంతపేట-నెల్లూరు.
17-7-74

# జిల్లా ఐక్యరైతు

శ్రీ ఆనంద ఆషాఢ బహుళ అమావాస్య
శుక్రవారం 19-7-74

## ధాన్యంలెవీ- రైతులబాధ్యత

ధాన్యం లెవీ చెల్లించని రైతులమీద నిర్దాక్షిణ్యంగా కేసులు పెట్టబడుతున్నాయనే అలజడి ఎక్కువగావుంది. ఇదివరలో కొందరు రైతులకు కోర్టులు జరిమానా విధించడంకూడా జరిగింది.

ఇందులో అధికార్ల తప్పు, రైతుల తాత్సారం రెండూ వున్నాయి. రైతులమీద ప్రతి సంవత్సరం ధాన్యం లెవీ విధించబడుతున్నది. కాని విచ్ఛితంగా వసూలు చేయడం మాత్రం జరగడంలేదు. మొదట్లో కొంతమంది వద్ద వసూలు చేయడం, తర్వాత మానేయడం; ఒక్కో సంవత్సరం గ్రామ సముదాయంమీద ఇన్ని పుట్లని నిర్ణయించడం, వ్యక్తిగతంగా రైతుల తొలికి పోకుండడం; ఒక్కొక్కసారి కఠినంగా వుండడం, మరొకసారి సడలిపోవడం; సేకరణాధికార్లను మెప్పించగలిగిన వారు మినహాయింపబడడం, ఆమాట్లాన్ని అనుసరించలేనివారు పీడింపబడడం - ఈ కారణాలతో ధాన్యం లెవీ అంటే రైతులకు నిర్లక్ష్యమైపోయింది. లెవీ ధాన్యానికి ప్రభుత్వం చెల్లించే ధరకు, మార్కెట్ ధరకు పుట్టికి (8½ క్వింటాళ్ళు) రూ 150 లు మొదలు రూ 400 ల వరకు తేడావున్న కారణంగా, సాధ్యమైనంత వరకు లెవీ చెల్లించకుండా తప్పించుకోవాలనే మనస్తత్వం రైతులలో ప్రబలింది. లెవీ సేకరణలో ప్రభుత్వ విధానం నిలకడగా లేనందువల్ల, నిర్బంధంగా లేనందువల్ల, రైతులలోకూడా వుదాసీనత పెచ్చింది.

అధికార్లవల్ల ఇంకొక లోపంకూడా జరుగుతున్నది. సకాలంలో లెవీ నోటీసులు రైతులకు జారీచేయడంలేదు. ధాన్యం చేతికొచ్చేలోగా రైతుకు ఎన్నో అవసరాలు ఎదురుచూస్తుంటాయి. బాకీదార్లు కల్లంలోనే తయారవుతారు. ఏదోఒక ధరకు తెగనమ్ముకోందే జరగదు. అటువంటి వాళ్ళకు అలస్యంగా లెవీనోటీసులు జారీ అయితే వాళ్ళ ఎక్కడనుండి తెచ్చి కొలుస్తారు? తమలెఖ్యాన్ని, అంస్యాన్ని గమనించకుండా అధికార్లు రైతులమీద కేసులు పెట్టి శిక్షింపజేయడం ఏమి న్యాయం?

ముఖ్యంగా ఈ సంవత్సరం రైతులలో ఒకవిధమైన నిరసనభావం ప్రబలింది నిరక్షరాస్యుడిలోకూడా చైతన్యం వెల్లి విరిసింది. అన్నివిధాల రైతును నలిపి వేసింది ప్రభుత్వం. అలసుకు ఎరువు కూడా యివ్వశేకపోయింది. ఎరువు యివ్వలేని ప్రభుత్వం లెవీని ఎట్లా విధిస్తుంది అనే ప్రశ్నను ప్రతి రైతూ వేశాడు. రెండింతల ధరకు ఎరువు కొని వేసుకొని, తక్కువ ధరకు లెవీకొలవడం పిచ్చి అనే వ్యతిరేకత రైతులలో స్పష్టంగా కనుపించింది. కాని రైతు అసంతృప్తి, కోపం, నిరసన, వ్యతిరేకత రైతుకే సరి. గొణగశంతప్ప ఇంకేమి చేయలేని నిస్సహాయుడు రైతు. ప్రేడ్ యూనియన్ మనస్తత్వం అతనికి వంట పట్టలేదు. లేకుంటే అతనిలో ఈ రెండేళ్ళలో ఏర్పడిన అసంతృప్తి, అసహనం క్రియారూపానికొచ్చివుంటే అహోర పరిస్థితి ఏమయ్యేదో వూహించలేము. అదీకాక, మిండికి సేద్యపు ఖర్చులకు సరిపోయే వంటనిచ్చే పాలు గలిగిన దున్న రైతుమీదకూడా లెవీ నిర్బంధాన్ని విధించడం వుచితంకాదు.

వ్యవసాయము, అధికార్లు తమ లోటుపాట్లను, రైతుల స్థితిగతులనుకూడా గుర్తించి వ్యవహరించాలి. అధికారం వున్నదికదా అని దిడిసి పడకూడదు, తొందరపడకూడదు. కేసులుపెట్టి, శిక్షలు అమలుజరిపించడం రైతులను రెచ్చగొడుతుంది; వారిలో తిరుగుబాటు తత్వాన్ని ప్రేరేపిస్తుంది. అందువల్ల సామ్యంగా, సమరసంగా, నయానభయాన లెవీధాన్యాన్ని సేకరించి, తమ లక్ష్యం నెరవేర్చుకొనుటకు ప్రయత్నించాలి. జులుము, జబర్దస్తీ రైతులకు సంబంధించి అనుసరించదగిన విధానాలు కావు. అతను దొంగాకాదు, దురాశాపరుడూకాదు. ఉత్పత్తికి రైతే మూలాధారమని గ్రహించగలిగితే, ఉత్పత్తి కుంటువడడం ఈ పరిస్థితుల్లో దేశానికి ఎంతనష్టమో గుర్తించగలిగితే రైతులలో అసంతృప్తిని, ఆగ్రహాన్ని వ్యతిరేకత కల్గించే చర్యలు తీసుకోము. లెవీకి సంబంధించికూడా రైతును శిక్షించే విధానాన్ని విడి, సమరసంగా పని సాధించుకునే పద్ధతిని అనుసరించవలసిందిగా ప్రభుత్వాన్ని, ముఖ్యంగా నెల్లూరు జిల్లాలోని అధికార్లను కోరుతున్నాము.

ప్రభుత్వం మరొక ముఖ్యవిషయాన్ని గమనించాలి. గ్రామాలనుండి ధాన్యాన్ని పూర్తిగొని పోతున్నారుకాని, అచ్చట వున్న సన్నజనానికి సరసమైన ధరకు బియ్యం సరఫరాచేసే బాధ్యతను వహించడంలేదు కష్టపడి చెమటోడ్చి పండించే వ్యవసాయకూలిని వాడి జీవితాన్ని వాడివదలి, ఆ ధాన్యాన్ని తీసుకొని పోయి ఇంకెక్కడో పంచిపెట్టడం సాంఘికన్యాయంకాదాలమ. ఏగ్రామంలో సేకరించేధాన్యంలో ఆ గ్రామావసరాన్ని బట్టి కొంత కోతాయించడం అవసరం. ప్రభుత్వం ఈ విషయంలో చర్యలు తీసుకోగలదని ఆశిస్తాము.

రైతులుకూడా తమ బాధ్యతను గుర్తించాలి. కేవలం తమలాభము, తమ శ్రేయస్సు నేచేకాకుండా; సంఘంలోని వినియోగ వర్గాల అవసరాలు, వారిపట్ల ప్రభుత్వ ధర్మాన్నికూడా గుర్తించి వ్యవహరించాలి. ఆహారధాన్యాలు కరవై, ధరలు అందుబాటుకాకుండా పోయినప్పుడు దేశంలో అరాజకం ప్రబలుతుంది, అది తమ శ్రేయస్సుకూ మంచిదికాదనే సత్యాన్ని గుర్తించాలి. ప్రభుత్వం లెవీ నిర్ణయించినప్పుడు, వాట్లు ఎప్పుడైనా సేకరణకు రాని, వాటిని చేతాయించివుంచి ఇవ్వడం కనీసధర్మం. లెవీ ఎగకొట్టుటకు ప్రయత్నించడం, నేరస్తులుగా పరిగణింపబడడం రైతుకు గౌరవప్రదమైన విషయంకాదు. బాధ్యతగల పౌరుడుగా- రైతూ తన విధ్యుక్తధర్మాన్ని నెరవేర్చాలి తమ సమస్యలు, కష్టసుఖాల విషయంలో ప్రభుత్వాన్ని కదలించగలిగిన, వణికించగలిగిన ఆందోళన సాగించవచ్చు; కాని దేశంపట్ల తమ ధర్మాన్ని మాత్రం విస్మరించకూడదు లెవీ విషయంలో రైతులు కేసులవరకు పరిస్థితులను విషమింపజేసుకోకూడదని విజ్ఞప్తి చేస్తున్నాము.

——

## (5 వ కాలం కొరవ)

దృష్టికి వస్తున్నట్టులేదు. ఆయనకు తెలియకుండా క్రిందస్థాయిలో జరుగుతున్న అన్యాయాలివి. సవరించలేరా?

ఈదగాలి —పంటు మస్తాన్‌రెడ్డి

——

# జనవాణి

## వెజవాడ రామచంద్రారెడ్డి కవితా వైదుష్యం

రైతుబాంధవులు స్వర్గీయ దివాకరుల దూరదృష్టిని మనుస్వాదినాయుడుగారి సమగ్ర జీవితచరిత్రవ్రాసి పూర్తిగాదింపులలో కొన్ని దాఖలాలకొంకు నా పుస్తకరాశిని కలయవెదుకుట జరిగింది. ఆ సందర్భంలో స్వర్గీయ వెజవాడ రామచంద్రారెడ్డిగారు స్వదస్తూరితో నాకు వ్రాసి పంపియుండిన రెండు పద్యాలగల లేఖలు లభించినవి.

అయాసంవత్సరములలో రెడ్డిగారికి పద్యరూపమున నేను పంపిన ఉగాది శుభాకినందనలకు బదులుగా నాకందిన పద్యాలివి. వారు నాకు వ్రాసియుండిన పద్యాలు ఇంకను కొన్ని యుండినవికాని అవి లభ్యము కాలేదు.

రామచంద్రారెడ్డిగారి కవితావైదుష్యము లోకులకు తెలియజేయుట బాగుండునని భావించుచున్నాను.

భావ సంవత్సరమున
నాకందిన ప్రతికాన్క.

"అందె కవికాన్క నేడిట హర్షమొదవె
ప్రీతినందుము నట్టిదె ప్రతిగ గొనుము
కవికి యానని దోటులు కవికి దిగువ
భావ భవభోగ భాగ్యముల్ బరగునాత!"

ఈశ్వర సంవత్సరమున అందినప్రతికాన్క

"రామానుజ నాశీస్సులు
ప్రేమములారంగ చేసె ప్రీతిగాగూర్చెడ
రామానుజ కీశ్వరయుగ
సేమంబులు గల్గుగాత శేముషియుతమై"

ఈ రెండుపద్యాలేదాలు వారిప్రతిభ దాటి చెప్పేందుకు.

తిరుత్తని —బూదూరురామానుజులురెడ్డి

## బియ్యం సరఫరా

కిలో బియ్యం రెండు రూపాయలు పలుకుతున్న గడ్డురోజుల్లో జిల్లాకలెక్టరు ఎస్. టి. ఓ. లు, హరిజన గిరిజనాది బలహీన వర్గాలకు చౌకగా సరఫరా చేయిస్తున్నారు. ఎజన్సీ ఓ. లకు కిలో రు 1-53 లు, హరిజనులకు కిలో రు 1-37 లకు యిచ్చేట్టు ఏర్పాటుచేశారు. మధ్యతరగతి వారిక్కూడా కిలో రు 1-53 లు లెక్కన సప్లయి చేయిస్తున్నారు.

కాని అసరవరా 4 కి. మీ లు, అంతకు లోపు చక్కెర కార్డుల సైన వారానికి 3 కె జి ల బియ్యం ఇచ్చేట్లు ఉత్తర్వులేకాదు. వారానికి మూడు కె.జి లంటే ఏమూలకు? కనీసం ఇద్దరున్న కుటుంబాలకుకూడా సరిపోదు.

చక్కెర కార్డుల పద్ధతే అనవసరం. పోని, అసైనా 10 కె. జి. లు యిస్తే సహాయం చేసినట్టవుతుంది.

నెల్లూరు —టి. రమణయ్య

## కాఫీ త్రాగాలా? వద్దా?

అన్ని ధరలూ పెరుగుతున్నాయి కదా, కాఫీ మాత్రం ఏం పాపం చేసిందని దాన్ని పెంచిహార్చున్నారు హోటళ్ళవాళ్ళు. ట్రాకు రోడ్డులో ఒక హోటల్లో నిన్న మొన్నటి దాకా కప్పుకాఫీ 30 పైసలుండేది. ఇప్పుడమాంతం 35 పైసలైంది.

కాఫీ పెరిగింది కదా అని టీ కూడా దానితోపాటు పెరిగింది. కప్పు టీ అని ఇస్తారు; అందులో ఒకటన్నర చెన్చు టీ కూడా వుండదు. అది 15 పైసలుండేది 20 పైసలయ్యాయి. ఇక కాఫీ, టీ మీద కూడా ఆశ వదలుకోవల్సిందే!

—ఒక కాఫీప్రియుడు

## నిరుద్యోగులకు న్యాయం!

నిరుద్యోగులకు ఉద్యోగాలివ్వకపోవడం అన్యాయం అదటుచుండి. కనీసం ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజీలో నైనా న్యాయం జరక్కపోతే ఎట్లా? నేను 1971 లో ఎంప్లాయిమెంట్ ఎక్స్‌చేంజ్‌లో రిజిస్టరు చేయించుకున్నాను. ఈ సంవత్సరం రినూవల్‌కోసం వెళ్తే, డిసెంబరు రినూవల్‌కార్డు అందలేదన్నారు. సర్టిఫికేట్ ఆఫ్ పోస్టింగు చూపాను ఐనా ప్రయోజనం లేకపోయింది. మళ్ళీ రిజిస్టరు చేయించుకోవల్సిందే నన్నారు

ఇట్లాంటి అబందర వ్యవహారాలు ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజ్ ఆఫీసరు

—కొరవ 3 వ కాలంలో

# ఆర్డినెన్సులు

[శివపేటికొరవ]

గ్రెసుపార్టీవారు అంతర్‌గర్భితంగా అంటున్నారు దీనిని విదారించాం.

పార్టీ మధ్య, లేక వ్యక్తులమధ్య పోటీ వుంటే వొట్టపెట్టెకు అర్థంవుంది. ఇష్టమైతే నిల్చిన అభ్యర్థికి వేయడం, ఇష్టంకాకుంటే ఇష్టంలేదనిచెప్పే కాగితంముక్కలు పడవేయడం – ఇందుకై రెండుపెట్టెలుంటవి. అభ్యర్థి ఒకడే. ముందుగానే దరఖాస్తులు పరిశీలించి పార్టీ (ఒక్కపార్టీయే వేతానికి, నమ్ము-నమ్మకపో) అభ్యర్థిని ఎంపిక చేస్తుంది అటువంటి విధానాన్ని ఆమోదించేదీ–ఈ దేశంలో పవర్ చేతికిచ్చిక్కే అమలుజేసేదీ – అయిన కమ్యూనిస్టు పార్టీలో కాంగ్రెస్‌పార్టీకి పాత్ర లక్షణంగా కుదిరింది.

కాని, ప్రజలకు మూర్ఖమైపోయిన అభ్యర్థులను దిగిరమ్మని, ఆ తర్వాత ప్రజల ప్రతినిధుల కూటములద్వారా పరిస్థితిని పరిశీలించి గుణగణాలనుమించి చరితగల, శేకశీలంగల, శేక సామర్థ్యంగల, శేక విద్యగల, వీలైతే ఆ లక్షణాలలో అనేకంగల, మళ్ళీ మాట్లాడితే అన్నిగల అభ్యర్థులను ప్రజలే నెగ్గించుకునే పథకం, నవసమాజనిర్మాణ పథకం జయప్రకాశ్ తీస్తే, అది ఫాసిస్టవుతుందా?

మా వినయపూర్వకమైన విజ్ఞప్తి- అన్ని పార్టీలు ఆయనకు సాయపడండి. ఆయన ప్రయోగం నెగ్గితే, అందులో కీర్తిని అందరు పంచుకోవచ్చు. ఇప్పటి పార్టీల కన్నిటికి జయప్రకాశ్ పార్టీరాహిత్యమంటే హడల్! అనవసరమైన భీతి అని మా అభిప్రాయం. ఆ భయంకూడా ఆయనే తీర్చాడు. పార్టీరాహిత్యం ఆదర్శం, సుదూరమైన గమ్యం.

ప్రభుత్వం, పార్టీలు అన్ని ఎవరికి చేత నైనంతగా చేతానికి సేవజేశాయి, పిమ్మట పాడుజేసికూర్చున్నవి. వారిఅదృష్టంకొద్దీ, మన సౌభాగ్యం కొద్దీ జయప్రకాశ్‌వంటి ఆధునిక నాయకుడు మనకు లభించినాడు. ఆయనతో తగవు ఎవ్వరికీ హితకారి కాదు.

ఆయనకు పట్టం అక్కరలేదు. ఆయన ప్రజల హృదయాధినేత. ఆయనప్రయోగం నెగ్గినంతవరకు మేలే. ఎక్కడైనా కొరవడితే వునఃపరిశీలించి దిద్దుకుందాం. మనతోపాటు ఆయనా దిద్దుబాటు సుముఖుడు.

పర్వతాయ బృందాలలోవచ్చిన అపోహను ఆయన తొంగించుకుని జయజయధ్వానామధ్య, ఆదార్య దినోదాత్త ఆశీర్వాదాలతో ఆయన పాగిపోతున్నాడు. ప్రజలలో పలుకుబడికై అనేకరకాలైనవారు ఆయనమెట పోవచ్చును కాని, నవసమాజ నిర్మాణం కోరేవారు తప్పక ఆయనవెంట పోవలెను.

——

# ధరల దెబ్బకు తట్టుకోలేనివారి ఆదాయాలపైనా ఆర్డినెన్సులు?

• చుండి జగన్నాథం •

మన ఆంతరంగిక పరిస్థితి పరిశీలిస్తే, రక్షణరంగాన మనం గట్టిగానే వున్నాం గాని భక్షణ రంగాన బలహీనంగా వున్నాం. భజన వహీం బిన భోజన్ కే (భోజనం లేనిది భజనలేదు) అనే వాక్యంలో ఎంత గంభీరమైన సత్యం ఇమిడివున్నదో మనంఎరుగుదుము. కాని, సంపన్నులు, మధ్యతరగతివారు, బీదలు అందరు భక్షించలేక ఆవేదనచెందుతున్నారు నిత్యంవాడుకునేవస్తువుల ధరలు మండిపోతూవుంటే, ఏంచేస్తారు? బియ్యం వరకు మన రాష్ట్రం మెరుగు. రూ. 1-40 పైసలకు చాలమందికి బియ్యం దొరుకుతున్నది. ఇతరత్రా అదీకష్టమే.

ఈ విషమపరిస్థితివల్ల దేశంలో ఎన్ని అరిష్టాలు వచ్చినవో మనం గమనించినాము. ప్రభుత్వం అదిరిపడింది. ఇక బిగుసుకు వేయకపోతే లాభంలేదని గ్రహించింది. డబ్బు ఎక్కువగా చలామణిలో

## అబ్దుల్లాకు మళ్లీ కాశ్మీర్ 'కిరీటం'?

వుండడం ధరల పెరుగుదలకు ఒక కారణం. ఐతే అది ఎటువంటి డబ్బు? మధ్యతరగతి, దినకూలీ జనం–వీరి వద్ద వున్న డబ్బా ఎక్కువ? మండేధరలు చిన్న ఆదాయాలను తినేస్తున్నవిగదా, వీరి వద్ద మిగిలిందెంత?



పైగా, ఉత్పత్తి చాలా తక్కువగా వుండి వీరివద్దగల సొమ్ము చాలా ఎక్కువగా లేదు. వస్తువు లభ్యమయ్యే స్థితిలో వున్నా, అది జనసామాన్యానికి ఎందుకు సరసమైనధరకు దొరకలేదో చెప్పాలంటే సిగ్గుచేటు!

అటువంటప్పుడు, డబ్బు నిజంగా ఎక్కువగా ఎక్కడున్నదో అక్కడనుంచి దానిని తీసివేయడం న్యాయం. కాని, ధరలదెబ్బకు తట్టుకోలేనివారి ఆదాయాలపైనా ఆర్డినెన్సులు తేవడం?

అందువలన, జీతనాతాలవారంతా విజృంభించి ఆర్డినెన్సులను వ్యతిరేకిస్తామన్నారు. ప్రభుత్వంతో పొత్తుగల కమ్యూనిస్టుపార్టీ అవి రద్దయ్యేవరకు నిద్రపోరాదని, కార్మిక బృందాలన్నీ, ఉద్యోగబృందాలన్నీకలసి ఏకోదరంగా వాటిని నిరోధించవలెనని ఘోషించింది. ఇతరపార్టీలు సరేసరి.

ప్రభుత్వం మేల్కొన్నది. చేసిన ఆర్డినెన్సులను అలాగేవుంచి, ఎక్కువ ఆదాయాలుగలవారు–ఆదాయంపన్ను ఎగవేసేవారు–ఆటావతువారి ఆదాయాలను చాలా భాగం సేకరిస్తున్నట్లు ప్రకటించింది. ద్రవ్యనిధులనుంచి ఎక్కువగా సొమ్ముతీసుకుని పాతుపెట్టేవారి లెక్కలు పరిశీలిస్తానన్నది. ఉత్పత్తిపెంచి, నిత్యావసరాలు నిర్విఘ్నంగా దొరికే పథకం అమలుకు వస్తుందని పలికింది.

ముందటచేసిన ఆర్డినెన్సులు చేయకుండా ఇవన్నీచేస్తే అందరు స్వాగతం పలికేవారు. తొందరపాటువల్ల, కార్మికుల–ఉద్యోగుల వైరుధ్యాన్ని, వ్యతిపక్షాల వైమనస్యాన్ని ప్రభుత్వం కొనితెచ్చుకున్నది. ఇది అలవాటులో జరిగిన పొరపాటుకాబోలు!

• •

కాశ్మీర్‌లో నాటకం రక్తిగట్టింది. జనవాక్య సంఘ నాయకులలో పెద్ద చీలిక వచ్చింది. జనవాక్య స్థానే మరొక ఉపాయాన్ని అన్వేషించి భారత–కాశ్మీర్ సంబంధాలను సుదృఢం చేసుకోవలెనని షేక్ అబ్దుల్లా–మీర్జా అఫ్జల్‌బేగ్ మొదలైనవారు పూనుకున్నారు. పైగా, పాక్–ఆక్రమిత కాశ్మీర్ భారతదేశానికి రావలెనని పట్టుబట్టినారు. కాశ్మీర్ ప్రజలకు భారత ప్రభుత్వ దర్శ ఇష్టం కాకపోతే, త్యాగభూమిలో తమ నివాయిత్వని, ఆవేదనను వారు వ్యక్తపరచుకొని పోరాడవలెనని అన్నారు. ఐతే, ఈ పోరాటానికి, పాక్ సీమకు సంబంధం లేదన్నారు. మన ప్రధాని మాటలకు అబ్దుల్లా–బేగ్‌గారలకు మధ్య జరిగిన సంప్రదింపుల ద్వారా, మళ్లీ పోరాటం లేకుండానే కాశ్మీర్ ప్రజలు తమ భవితవ్యాన్ని స్వేచ్ఛగా కొనసాగించుకోగలరని తెలిసింది. తత్ఫలితం? అబ్దుల్లాకు మళ్ళీ కాశ్మీర్ 'కిరీటం' లభ్యం; అంతేగాక అఖిలభారత రాజకీయాలలో ఆయనకొక అగ్రస్థానంకూడా లభ్యమవుతుంది.

కాశ్మీర్‌లో జనవాక్య సంఘంలోని రెండవ భాగాన్ని అవామీ కమిటీ నడుపుతున్నది. మౌల్వీ మిర్వాయిజ్ ఫరూక్, యువకుడు, దానికి నాయకుడు. అబ్దుల్లా–బేగ్ బృందం ద్రోహం చేసిందని వీరివాదం. వీరు వ్యతిరేక ప్రదర్శనలు చేస్తున్నారు. ఈసమయంలోనే పాక్‌రేడియోలో వీరిని ప్రశంసిస్తున్నారు. అబ్దుల్లా – బేగ్ వగైరాలు 'భారత సామ్రాజ్యవాద సాధనాలు' అని అభిశంసిస్తున్నారు.

ఈ సమయంలోనే మన సరిహద్దున పాక్‌సేనలు అధికంగా కేంద్రీకృతమైనవి. కాని, మనసేనలే తమ సరిహద్దున ఆక్రమాక్రమణ చేసినట్లు పాక్‌రేడియో ప్రచారం చేసింది.

మనం రక్షణ వ్యవహారంలో సర్వసన్నద్ధంగా వున్నాం గనక దిక్కేమీలేదు.

• • •

పాక్ – ఆఫ్ఘన్ సంబంధాలు విషమించినవి. ఆంతరంగికంగా బలూచీగొడవ, ఫ్రాంటియర్‌గొడవ పెద్దవై, దేశాన్ని మరి రెండు ముక్కలుచేసే ప్రమాదం వున్నది. పాక్ ప్రధాని సుస్థిర పక్షం వహించి అహ్మదీయులను ముస్లిములేకాదనే ధోరణికి దగ్గరగా వచ్చినాడు. బాంగ్లాదేశ్‌తో ఇంకా రాజీ కుదరలేదు. ఈ బాధలకోర్వలేక మన పొరుగుసీమ కరిగిపోవాలని మన అభీష్టంకాదు. వారు మనం కలిస్తే ఎక్కడలేని బలం ఇద్దరికీ వస్తుంది. ఇది గ్రహించని పాకిస్తాన్ ప్రభువులు దేశాన్ని దిగజారిస్తే మనమేం చేయగలం?

• • •

ప్రభుత్వం మరొకవిధంగా శత్రుత్వాలను కొనితెచ్చుకుంటున్నది. దానిని నడిపించేపార్టీకి అర్గనైజేషన్ అన్నది శూన్యం. అందువల్ల ప్రభుత్వమే సర్వస్వం. ఆ ప్రభుత్వానికి సర్వాధినేత, సంకల్పశౌరి అయిన ప్రధానమంత్రియే దిక్కు. నామకహా అర్గనైజేషన్ కూడినా, ప్రధానిమాటే వేదం. ఆ వేదంప్రకారం ప్రభుత్వాన్నెదిరించేవారు ఫాసిస్టులు. కావున వారి ప్రచారం నెగ్గకుండా దేశంలో పోరాడవలసిందని కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ శాసించింది. ఇదొక స్వాప్నిక జగత్తు.

దేశంలోవుండేది కాంగ్రెసుపార్టీలు రెండు, జనసంఘాలు రెండు, సోషలిస్టుపార్టీలురెండు, కమ్యూనిస్టుపార్టీలు రెండు, నగ్జలైట్లబృందాలు నాలుగు, క్రొత్తగా రాబోయేఒక పార్టీ (అదివస్తే ఒకటే సోషలిస్టుపార్టీ మిగిలిపోతుంది) ఇందులో ఏదీ ఫాసిస్టుపార్టీకాదు.

ఓట్లపెట్టెను అగౌరవించే ఉద్యమాన్ని జయప్రకాశ్‌జీ నడుపుతున్నారని ఆరోపించి, దానిని ఫాసిస్టు అని ఇందిరా కాం

—కొరవ 2 వ పేజీలో

ఎరువులు

## గ్రామకమిటీల పంపకం ఎట్లావుంది?

ఎరువుల పంపకానికిసంబంధించి నెల్లూరు జిల్లా అభ్యుదయ రైతుసంఘంపక్షంగా శ్రీ నాయుడు దశరథరామరెడ్డి కలెక్టరుకు ఒక నివేదిక సమర్పించారు.

గ్రామ సంఘాలనేవి కేవలం బూటకమని; కరణం యిచ్చే సాగు వివరం ఆధారంగా బి. డి. ఓ. ఎవరికి ఎంత ఎరువు ఇవ్వమంటాడో అంతకు పర్మిట్ ఇవ్వడమే విలేజి కమిటీ చేస్తున్న పని అని; ఈ పద్ధతివల్ల అభిమాన దురభిమానాలకు ఆస్కారం కల్గుతుందని; దీనివల్ల పర్మిట్లు ఇవ్వడం ఆలస్యమై, ఎరువుల సరఫరా ఆలస్యమై, అదను దాటిపోతుందని; అదనులో ఎరువు వేసుకుంటే దండిగని; అందువల్ల ఏ నెలకానెల జిల్లా కోటానుండి గ్రామ సంఘాలకు కేటాయించి, వాటి ద్వారా పంపకం చేయించాలని; సక్రమంగా పంపిణీ జరుగుతున్నది లేనిది పర్యవేక్షిస్తూ, సకాలంలో చర్యలుతీసుకోవాలని దశరథరామరెడ్డిగారు ఆ నివేదికలో కోరారు.

విలేజ్ కమిటీల పంపకం వ్యవహారం పరిశీలించ తగిందిగానే కనబడుతుంది. వీటిద్వారా ఇప్పటికి ఒక నెల పంపకమే జరిగింది. అదే అధ్వాన్నంగా వున్నట్లు అంటున్నారు. ఈ పంపకం దొంగలు దొంగలు వూళ్ళు పంచుకున్నట్లుగా వున్నదా అనిపిస్తున్నదంటున్నారు. నిజంగా పైరుపెట్టిన కొందరికి కొన్ని గ్రామాలలో ఎరువు పంపకం కాలేదంటున్నారు. లోతుగా విచారించవలసిందే ఆరోపణలు చేయడం తొందరపాటుగా వుంటుంది. ఆయా గ్రామాల రైతులు గ్రామ కమిటీల

—కొరవ 8 వ పేజీలో




వివాహమునకు–ముందు–వెనుక పోయినయవ్వనమును తిరుగా పొందండి!

మీవ్యాధి ఏరకమైనదని గులుపడవద్దు. పురుషత్వంతక్కువ ఇంద్రియ బలహీనత, కామ్యంలో వృద్ధత్వం, స్వప్నస్ఖలిత శరీర బలహీనత, అజీర్ణం, మలబద్ధకం, శీఘ్రస్ఖలితం మూత్రంలో ఇంద్రియం కలిసిపోవుట, నరముల బలహీనత, వివాహమైనతర్వాత నిరుత్సాహంకలుగుట యిటువంటి గుణములుగలవారు శృంగార రహస్యనిపుణులైన

డా. సూరజ్ చౌదరిగారిని సంప్రదించండి.

సూరజ్‌చౌదరి డిస్పెన్సరి కో-ఆపరేటివ్‌బ్యాంకు యెదుట, (మదీనా వాచ్‌కంపెని ప్రక్కన) 16/112, ట్రంకురోడ్డు—నెల్లూరు.


## వాకాడు సంస్థలకు పట్టిన గ్రహణం త్వరలో వదలుతుంది -వీరమాచనేని

కాంగ్రెసుపార్టీ క్షమావ్యాదయు వైశాల్యం చాలాకు లేపెట్టు పెట్టు, బంగం వారి రాజకీయ చదరంగంలో సరిక్రొత్త పావు–రాష్ట్ర కాంగ్రెసధ్యక్షుడు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ 15 తేది ఉదయం హైదరాబాదు ఎక్స్‌ప్రెస్సులో గూడూరు విచ్చేశారు. పార్లమెంటుసభ్యుడు శ్రీ ఎన్. జనార్దనరెడ్డి వీరమాచనేని గృహనామధేయానికి సరితూగే విధంగా స్టేషన్లో వీరోచిత స్వాగతం ఏర్పాటుచేశాడు. నిలువెత్తు పూలమాలలు సరేసరి; క్రొత్తగా రిక్షావాళ్ళు, రైల్వేవర్కర్లు, మోటారు వర్కర్లు వగైరా కార్మికజనాన్నికూడా స్టేషనుకు రప్పించి కాస్త సోషలిస్టుప్రదర్శనం ఇప్పించాడు. మొత్తంమీద క్రొత్తపద్ధతిలో తన ప్రాభవప్రదర్శనం చేశాడు జనార్దనరెడ్డి.

రైలుదిగిన వీరమాచనేని కాసేపు సేదదీరి, సకల మిత్ర అభిమాన అనుచర బృంద సమేతంగా వాకాడు తరలివెళ్ళారు. వాకాడు పునస్వాగతమిచ్చింది – బ్యాండు మేళం వగైరా హంగు పొంగులతో. శ్రీ బాలకృష్ణారెడ్డి, జనార్దనరెడ్డి ఆయనకు సంస్థలన్నీ వివరంగా చూపించారు; ఆయనా ఓపిగ్గా చూచారు. పేదాది పిల్లాయలు బాలురు తీరి, గిన్నెలు పట్టుకొని అన్నం వడ్డించుకవెళ్ళే దృశ్యం వీరమాచనేనిని కలచివేసినట్లుంది. కళ్ళలో నీళ్ళు తిరిగాయి ఆయనకు.

తెలుగు చలనచిత్రరంగ శిరోభూషణం–పద్మభూషణ్ డాక్టర్ బి. ఎన్. రెడ్డి సతీసమేతంగా వాకాడు వచ్చి, వీరమాచనేని కార్యక్రమంలో కలిశారు.

### జ్యోతి దినోత్సవం

మూడు రోజుల్లో షష్టిపూర్తి చేసుకొనే శ్రీ ఆర్. యల్. రెడ్డిబాబాచేరారు. పాఠంకాలం అందరూ విద్యానగర్ కాలేజి షష్టి వద్దారు.

రెండుమూడేళ్ళ ఇవతల వాకాడులో పెద్దమార్పువుంది. మునుపటి ఆర్భాటాలకు ఆడంబరాలకుస్వస్తిచెప్పింది. ఊరేగింపులు, ఉత్సవాలు, బొట్లు, తప్పెట్లు, మాతబిందులు, బుట్టబొమ్మలు వగైరా నానావిధ జానపద కోలాహలం మానుకొని, నిశ్శబ్దంగా నిబ్బరంగా స్వాగతం చెప్పడం అలవర్చుకుంది. ఆమార్పు పొందాగా నిండుగా వుండిదికూడా. కానీ ఎందువల్లనో ఈసారి మళ్లీ రెండేళ్ళ వెనక్కు వెళ్ళి, నవరు తతంగం యావత్తు దద్దబలుగా జరిపించింది.

వాకాడు గమిట్లోనుంచే రథోత్సవం మొదలైంది – సర్వాలంకార భూషితంగా. వీరమాచనేని, బి. యన్., ఆర్. యల్. రథారూఢులై వాకాడు ప్రవేశించారు.

జ్యోతి దినోత్సవసభకు శ్రీ జనార్దనరెడ్డి స్వాగతం చెప్పారు. తమ సంస్థల ఈతిబాధలతోపాటు విద్యావిధానం, తెమ్మాల్సిన మార్పులు వగైరా విషయాలు కూడా ప్రస్తావించారు. అన్ని యూనివర్సిటీలు మూడేళ్ళపాటు మూసేసి, విద్యార్థులకు మూడు ప్రాంతాల్లో మానసిక శారీరక సాంకేతిక శిక్షణ యివ్వాలని జనార్దనరెడ్డి విద్యావిషయకగోష్ఠిలో సూచించారట. ఆ సూచన ఒక పథకరూపంలో ప్రభుత్వం ముందుంచమని గోష్ఠి సంఘం యిచ్చిందట. జాతీయస్థాయిలో ఆ పథకం అమల్లోకి రావాలని, ఈలోగా తమ సంస్థలు వృత్తి విద్యకు, సాంకేతిక శిక్షణకు అధిక ప్రాధాన్యమిచ్చేట్లు మార్పులు చేస్తున్నామని జనార్దనరెడ్డి అన్నాడు.

బాలకృష్ణారెడ్డిగారు ఆవేదన చూపారు. మా సంస్థల్ని తీసుకోమని చెప్పాం. వీలు కాదన్నది ప్రభుత్వం. గుడ్డిగా కొట్టిపారే

—కొరవ 8 వ పేజీలో

# నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

## షష్టిపూర్తి వైభవో పేతంగా జరిగింది

శ్రీ ఆర్. యల్. రెడ్డి షష్ట్యబ్దిపూర్తి - గోపాలరెడ్డిగారిమాటలలో - అనుకున్నదానికన్నా వైభవోపేతంగా జరిగింది. టవున్ హాలు కలియుగ వైకుంఠంగా ధగధగ మెరిసిపోయింది. ఆహారాలు క్రిక్కిరిసిపోయారు. పూలమాలలు ఆకాశమంత ఎత్తున దిబ్బపడ్డాయి. నూత్నవస్త్రాలు నూరో ఏభైవరకు దాటాయి. ఒక వ్యక్తికి నెల్లూరులో ఇంతటిమహోత్సవం జరగడం గత పాతికేళ్ళలో ఈ విమర్శకుడు చూడలేదు. ఒకమిత్రుడన్నట్లు ఆర్. యల్. రెడ్డి నిజంగా అదృష్టవంతుడు.

ఉత్సవవిశేషాలు సచిత్రంగా మరువారం.

## మరో హక్కుల తీర్మానం

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి శాసనసభలో 'జమీన్ రైతు' మీద మరో హక్కుల తీర్మానం ప్రతిపాదించాడు.

28-6-74 తేది 'నెల్లూరు ముచ్చట్లు'లో 'శాసనసభలో జి. ప.' అనే శీర్షిక క్రింద బడ్జెటు ఓటమి వ్యవహారాన్ని శ్రీ శ్రీనివాసులురెడ్డి శాసనసభలో ప్రస్తావించాడని, బడ్జెటును జిల్లాపరిషత్తు ఆమోదించకుంటె, ఆమోదించే అధికారం ప్రభుత్వానికున్నదని; ఆ కారణంగా జి. ప. ను రద్దు చేయవలసిన అవసరంలేదని ముఖ్యమంత్రి జవాబు చెప్పారు అంటూ- మేము వాడిన ఒక చిన్న సామెత శాసన సభాహక్కులను భంగపర్చాయని శ్రీనివాసులురెడ్డి తీర్మానం ప్రతిపాదించాడు. అది కేవలం ఒక సామెత మాత్రమేనని, ఆశాభంగాన్ని తెలిపేందుకు వాడింది మాత్రమేనని; సభ్యుణ్ణి కాని, సభనుకాని కించపరచే ఉద్దేశ్యం లేదని సంపాదకుడిచ్చిన వివరణతో స్పీకరు ఏకీభవించి, తీర్మాన ప్రసక్తిని విరమింపచేశారు.

## ఈ అన్యాయాన్ని అరికట్టండి!

డీజల్ ఆయిల్‌కు సంబంధించి పరిస్థితి అధ్వాన్నంగానేకాదు, మరీ అన్యాయంగా వుంది. బస్సులు, లారీలు నింపుకోవడం, మొగమోటస్తులకు నామకార్థంగా పోయడం, బ్లాక్‌మార్కెట్‌లో అమ్ముకోవడం జరుగుతున్నదేకాని, అవసరం కలిగిన మామూలు మనిషి గిజగిజలాడినా ఒక్కలీటరు పోయడంలేదు. స్టాకులేకపోయకుంటే అనుకునేదిలేదు; కాని కడుపు మండిపోయేవిషయం- ప్రక్కన ఇంకొకరికిపోస్తూ, కొందరికి లేదు పొమ్మనడమే ఘోరం! ఈ అన్యాయం నిర్భయంగా, నిరాఘాటంగా, అడిగేదిక్కులేకుండా జరిగిపోతూనేవుంది.

విద్యుత్ సరఫరా రోజుకు ఎనిమిది గంటలుమాత్రమేవుంది. ఆయిల్ ఇంజన్లు లేకుంటే, సాగేసాగదు. దుక్కికి, నూర్పిడికి ట్రాక్టరు కావాలి; డీజల్ లేకుండా ట్రాక్టరు కదలదు. కాని ఇదే కరవైంది. డీజల్ సరఫరాయే తగినంతగా లేదనుకోండి; వున్నంతవరకైనా పంపకం సరిగా జరగాలి. నెల్లూరులో అదే కరవైంది. పల్లెటూరునుండి డబ్బా చేతపట్టుకొనివచ్చే రైతు పెట్రోలు బంకులచుట్టూ కాళ్ళరిగేటట్లు తిరగవలసివస్తున్నది; దేబిరించవలసివస్తున్నది; ప్రాధేయపడవలసివస్తున్నది; చీదరింపుకు గురికావలసివస్తున్నది; ఇదేం ఖర్మరా దేవుడా అనిపిస్తున్నది. అభాగ్యరైతుకు ఇంత దుర్గతి పట్టింది.

కలెక్టరుకాని, డి ఆర్ ఓ. కాని ఈ అన్యాయాన్ని అరికట్టాలి. స్టాకు వున్నంతవరకు అనామకుడైన రైతువచ్చినా డీజల్ ఆయిల్ పోసే ఏర్పాటుచేయాలి లేకుంటే ప్రతిబంకు వచ్చేస్టాకులో కొంత భాగం వ్యవసాయానికి కేటాయించాలి. ఈ విషయంలో వుదాసీనత వహించవద్దని జిల్లా అధికార్లను కోరుతున్నాము.




నూరేళ్ళు వర్ధిల్లాలి!

స్వార్థత్యాగి, అనుపమ దానశీలి

శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారికి

షష్టిపూర్తి మహోత్సవ సందర్భంలో

మా శుభాభివందనములు తెలియజేస్తున్నాము.

వారు నూరేళ్ళు ఆయురారోగ్యాన్నలతో వదాన్యుడుగా వర్ధిల్లాలని మా ఆకాంక్ష.

మంజు మిఠాయీలు

(స్వచ్ఛమైన నేతిమిఠాయి స్టాల్)

హొటల్ మంజు

(వివాహాదులకు దూరగొన్న మా సాహార లోటనశాల)

నెల్లూరు.


## దేవాలయాలశాఖ ఇన్‌స్పెక్టరు

నెల్లూరు దేవాలయాలశాఖ ఇన్‌స్పెక్టరు శ్రీ సి.హెచ్. వెంకటేశ్వరరావును అవినీతి నిరోధకశాఖవారు పట్టుకున్నారనే వార్తను గతవారం చదివారు. కాని ఎందువల్లనో గూడూరులో పట్టుకున్నప్పటి హర్షామోదాలు, దీనివిషయంలో కనపడడంలేదు. వెంకటేశ్వరరావును పట్టుకోవడం అన్యాయం అనేవాళ్ళు చాల ఎక్కువగా కనపడుతున్నారు. ఇది దురుద్దేశపూర్వకంగా, కక్షతో, కుట్రతోజరిగిన తతంగమని చెప్తున్నారు. అవినీతి నిరోధకశాఖ కేసు పట్టుకుంటే అందరూ సెబాష్ అనే విధంగా వుండాలి; వివాదాస్పదం కాకూడదు. అదీకాక వ్యక్తిగతద్వేషాలతో కూడినవాటిని వారు గ్రహించగలిగి వుండాలి.

## కామాక్షయ్య శ్రద్ధ

సౌత్‌లెవల్ క్రాసింగ్ ఓవర్‌బ్రిడ్జి విషయంలో మన పార్లమెంటు సభ్యుడు శ్రీ డి కామాక్షయ్య రైల్వే మంత్రికి ఒక జాబు వ్రాశారు ఆ బ్రిడ్జి నిర్మాణానికి వెంటనే డబ్బు మంజూరు చేయవలసిందని విజ్ఞప్తి చేశారు.

ఈ విషయంలోనేకాదు; కామాక్షయ్య, జిల్లాకు సంబంధించిన వివిధ సమస్యలమీద కృషి చేస్తూనేవుంటున్నారు. సంతోషకరమైన విషయం.

## 10 తరగతి ఫలితాలు

10 తరగతి పరీక్షాఫలితాలు ఈ వారం ఇంకొన్ని-

| స్కూలు | పరీక్షకు హాజరున్న వారు | పాసైన వారు | శాతం |
|---|---|---|---|
| నెల్లూరు | | | |
| ఆర్.ఎస్.ఆర్.ఎం. | 148 | 76 | 51 |
| ఇతర చోట్ల | | | |
| కొడవలూరు | 11 | 11 | 100 |
| తలుపూరు | 9 | 9 | 100 |
| అరిమేనిపాడు | 7 | 7 | 100 |
| సైదాపురం | 16 | 15 | 94 |
| కోట (బాలుర) | 32 | 29 | 91 |
| కలిచేడు | 24 | 21 | 88 |
| సంగం | 17 | 14 | 82 |
| చెన్నూరు | 39 | 30 | 77 |
| ముదివర్తిపాలెం | 15 | 10 | 67 |
| కోట (బాలికలు) | 16 | 10 | 63 |
| గూడూరు (బాలికలు) | 27 | 16 | 60 |
| కోవూరు(బాలికలు) | 66 | 35 | 53 |
| అల్లూరు-రామకృష్ణ | 96 | 45 | 43 |

ఈ సంవత్సరం ముఖ్యంగా గ్రామాలలోని హైస్కూళ్ల ఫలితాలు ఎక్కువగా సెంట్ పర్సెంట్‌గా వున్నాయి; గమనించారా? ఎందువల్ల?

## లారీ దోపిడీ ప్రయత్నం

కాలమెట్లావుందో చూడండి! 5 తేది సాయంకాలం కావలివైపు వెళ్ళుతుండిన ఒక లారీ సున్నపుబట్టి - అల్లూరురోడ్డు మధ్య చెడిపోయింది. లారీడ్రయివరు, క్లీనరు రిపేరు చేసుకొంటుండినారు. చీకటిపడిపోయినా లారీ రిపేరుకాలేదు.

బాగా రాత్రిఅయినతర్వాత కొత్తగుంట- కవురుగుంటకు చెందిన అరుగురు వ్యక్తులు కర్రలు గిర్రలు ఎత్తుకొని దొమ్మిగావచ్చి ఆ లారీవాళ్ళను చితుకగొట్టారు వాళ్ళు యుద్ధరేకావడంవల్ల ఏమీచెయ్యలేక నిల్చిపోయ్యారు. లారీలో బియ్యమో, గియ్యమో వుంటాయని ఆశపడ్డట్టున్నారా దోపిడీదార్లు. కాని పాపం, అందులోవున్నది గోధుమలు. ఏదోఒకటి దొరికిందే చాలునని వాళ్ళాగోధుమబస్తాలు ఎత్తుకొని వెళ్తుండినారు. ఇంతలో వచ్చే లారీ బొయ్యిలారీ గుమిగూడారు. లారీ మనుషులు ఈ దృశ్యంచూచి ఆ ఆరుగుర్ని తరుము

కన్నారు. వాళ్ళలో ఇద్దరుమాత్రం కాలికి బుద్ధిచెప్పారు; మిగతా నలుగురూ దొరికిపోయారు. రాత్రంతా వాళ్ళనక్కడే చెట్లకు కట్టేసి మర్నాడు ఉదయం కావలి పోలీసు స్టేషనుకు తీసుకొచ్చి అప్పగించారు.

## డిప్యూటీ. ఎస్. పి.

టౌన్ డిప్యూటీ. ఎస్. పి శ్రీ అనంతరామరెడ్డిని యాంటీ స్మగ్లింగ్‌కువేసి, అందులో వుండి శ్రీ బి యల్ ఆచార్యను టౌన్ డిప్యూటీ. యస్ పి.గా వేశారు ఆచార్య యాంటీ స్మగ్లింగ్‌లో మంచి పేరుపుచ్చుకొన్నాడు. అనంతరామరెడ్డికి యాంటీ స్మగ్లింగ్ అనుకూలమైన శాఖే!

## జి. టి. లో దోపిడి

16 తేది రాత్రి ఉత్తరం పోయే జి. టి. లో, రైలు కదలుతున్న సమయంలో నెల్లూరు స్టేషనులో, భార్యా భర్తలున్న ఒక ఫస్టుక్లాస్ కంపార్టుమెంటులోకి ఇద్దరు వ్యక్తులు ఎక్కి, ఆమె మెడలోని బంగారు గొలుసు లాక్కొని దూకి వెళ్ళిపోయారట రెండవ వ్యక్తిని మాత్రం పట్టుకున్నారట వివరాలు తెలియడంలేదు. ఫస్టుక్లాస్ ప్రయాణంలో ఎంత సుఖముందో అంత ప్రమాదమూ వుందండీ!

## వదాన్యత

బుజబుజనెల్లూరు రామాలయంవద్ద, రసాయనిక ఎరువుల వ్యాపార పితామహుడు శ్రీ ఎడ్లపల్లి గోవిందుశెట్టి యాత్రికులకు వసతిగృహాన్ని నిర్మించి ఇస్తున్నారట. సంపాదనకు వదాన్యత తోడైనప్పుడే రాణింపు. ఖద్దరధారి అయిన ఈ ఎరువుల బేహారికి మా అభినందనలు

• • •

కోటమిట్ట అగ్నిబాధితుల సహాయార్థం ఐరన్ మర్చెంట్స్ అసోసియేషన్‌వారు వెయ్యిరూపాయలు విరాళమిచ్చారట. సార్థకమైన సాయం!

## గుండెపోట్లు

మంచి మనసు, మర్యాదగల వ్యక్తి; ఉదయగిరి జూనియర్ కాలేజి, వినగల్లు హైస్కూలు దాత శ్రీ ఆల్తూరు రామరెడ్డికి స్వల్పంగా గుండెపోటువచ్చి కోలుకుంటున్నారు. మూడువారాలపాటు పూర్తివిశ్రాంతి అవసరమన్నారు డాక్టర్లు

• • •

తొణుకు బెణుకులేని వ్యాపారదక్షుడు, శ్రేష్ఠమైన నిర్మల వక్కపొడి ద్వారా ప్రసిద్ధుడైన శ్రీ బండి కొండారెడ్డికూడా గుండెపోటు మద్రాసులో చికిత్స పొందుతున్నాడు.

ఈ ఇద్దరు మిత్రులు త్వరలో కోలుకొని మామూలుగా పని మధ్య తిరగాలని మా ఆకాంక్ష.

## మరణం

బాలభియావేళంలో ప్రముఖపేట కంపెనీలో ఆడిటరుగా పదివేల నెలసరి జీతంలో వుండిన నెల్లూరీయుడు శ్రీ చక్కి రాల శ్రీనివాసులు (49) 1 తేది గుండెపోటుతో మరణించగా, అక్కడే అంత్యక్రియలు జరిగాయట. వృద్ధులైన తల్లి, భార్య, ముగ్గురు బిడ్డలున్నారు.

## స్టేట్ బ్యాంకిలో బి. ఎన్.

రైతుల పాలిట కల్పతరువైన నెల్లూరు స్టేట్‌బ్యాంకి టవున్‌బ్రాంచికి ఎందువల్లనో సినిమావాళ్ళంటే ప్రేమాభిమానాలెక్కువ. పదేళ్ళక్రితం జగ్గయ్యను ఆహ్వానించారు; ఇంకోసారి నాగభూషణాన్ని ఆహ్వానించి ఇంకేదో పంపకం చేయించారు; మొన్న 17 తేది కళామూర్తి, పద్మభూషణుడు శ్రీ బి. ఎన్. రెడ్డిగారిచేత ప్రీమియమ్ ప్రయిజ్ డిపాజిట్ బాండ్ల ప్రదానం జరిపించారు.

విశాలమైన బ్యాంకిహాలులో సభ సీట్‌గా ఏర్పాటైంది. బ్రాంచిమేనేజరు శ్రీ ఎ శ్రీనివాసులు బి. ఎన్. కళాభిజ్ఞతను ప్రశంసించి, బ్యాంకి కార్యకలాపాలనువివరించి, ఆహూతులను వచ్చిన స్వాగత వచనాలు చెప్పారు మంత్రినముకు రేబాల దశరథరామరెడ్డి, బి. ఎన్., రేబాల లక్ష్మీనరసారెడ్డి, జి. ప. ఛేర్మన్ మేగోర్ల ఉపన్యాసం గావించారు.

ఇక్కడ చెప్పుకోదగిన విశేషం-రెండే రెండురోజుల్లో 62 వేల రూపాయలకు ప్రైజుడిపాజిట్లు సంపాదించగలగడం. ఒక్కవాడైన బ్రాంచి మేనేజరు శ్రీనివాసులలో గొప్ప నిర్మాణశక్తి వున్నట్లుంది. ప్రజాసాన్నిహిత్యంలో, చురుకుదనంలో శ్రీనివాసులును చూస్తుంటే, మొదటి పేరే వచ్చే శ్రీ కె. వి. రామణా జ్ఞాపకానికి వస్తాడు మరో విశేషం బ్యాంకి సిబ్బంది అంతా ఒక కుటుంబంగా మెలగడం.

బి. ఎన్. నుండి బాండ్లు స్వీకరించినవారిలో కె. వి. ఆర్., గునుపాటి సుబ్బరామరెడ్డి, వై. వి. రెడ్డి వగైరా ముఖ్యులనేకులున్నారు. ఈ స్టేట్ బ్యాంకి వారి లాభదాయకమైన ప్రైజు డిపాజిట్ బాండ్ల కార్యక్రమం విజయవంతం కాగలదని మా అభిప్రాయం. అసలు పోకుండా, కట్టిన దానికి పదిరెట్లు మొత్తం మొదటి ప్రైజుగా వస్తుంటే విజయవంతంకాక ఏమవుతుంది? ఈ ప్రైజు డిపాజిట్ల డ్రా డిసెంబరులోనట. అదృష్టవంతులకు భలే అవకాశం!

## ఫోన్ల దుస్థితి

బాధ్యతగల ఒక వ్యక్తి 16 తేది తన ట్రంక్‌కాల్ విషయంలో జరిగిన అబంధా, ఆపరేటర్ నిర్లక్ష్యవైఖరిగూర్చి పై అధికార్లకు చేసిన ఫిర్యాదును, దానికి వాళ్ళు వ్రాసిన జవాబును చదివాము. ప్రతిఒక్కరి అనుభవమూ ఇంతే. ఆ మధ్య ఒక టెలిఫోన్ వినియోగదారుని ఒక ఆపరేటర్ అసభ్యంగా మాట్లాడాడట. అతను నేరుగా ఎక్స్చేంజి వద్దకు పోయి పెద్దగొడవే చేశాడట.

టెలిఫోన్ల పరిస్థితి బాగుపడకుంటే, ఆపరేటర్లు బాధ్యతగా సౌమ్యంగా వ్యవహరించకుంటే, తమ సిబ్బందిచేత పై అధికార్లు సక్రమంగా పనిచేయించలేకుంటే వందలు వేలు చెల్లించే టెలిఫోన్‌దార్ల సహకారాన్ని కోల్పోక ఏమవుతుంది?

## నెల్లూరు బజారు

| | |
|---|---|
| మొలగొలుకులు పుట్టి | 1000-00 |
| దొంగనంబర్లు | 900-00 |
| నల్లాలు | 1520-00 |
| జొన్నలు (దేశ) | 1680-00 |
| రాగులు | 1430-00 |
| వేరుశనగకాయలు 10 కె. జి. | 25-50 |
| బంగారు (సవరెత్తు) | 390-00 |
| వెండి (10 తు.) | 12-00 |




గ్యారంటీ చికిత్స

నపుంసకత్వము, నరములబలహీనత, అంగము చిన్నదై బిగితగ్గిపోవుట, శీఘ్రస్ఖలనము, స్వప్న స్ఖలనము, హస్తప్రయోగం, శుక్లనష్టము, సుఖవ్యాధులు, మేహమువలన సంభవించిన ధాతు నష్టము, ధాతుపుష్టికి, మానసిక వ్యాధులకు అనుభవసిద్ధమైన శాస్త్రీయ చికిత్స

ఆధునిక యంత్ర పరికరములతో ప్రత్యేక చికిత్స

—పోస్టుద్వారాకూడ చికిత్స చేయబడును—

డా॥ Md. కరీముల్లా, (సెక్సు స్పెషలిస్టు)

రంగనాయకులపేట - (జనుకతోంట) - నెల్లూరు - 524001.

## పి. వి.

(మొదటి పేజీ తరువాయి)

నిరక్షరంగా వదిలివేయాలని, మొదట్లో వుండాలనే పి.వి. అభిప్రాయం అంటున్నట్లు ఆయన గవర్నరు పదవిని అంగీకరించే ప్రశ్నలేదని అంటున్నారు.

వాస్తవంగా చూసినా ఆయన మనసులో ఏమి వున్నట్లుగాలేదు. ఇటీవల రాజధాని రాజకీయ వర్గాలలో వూహాగానాన్ని బట్టి పి.వి. అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమించబడే అవకాశముందా అనిపిస్తుంది. ఇటీవల ప్రధానిని కలుసుకొని వచ్చినతర్వాత పి.వి. సంతోషంగా వున్నారని, ఏదో పదవికి వాగ్దానం జరిగివుంటే వచ్చునని ఆయన అనుచరులు అనుకొన్నారు. ఆవాగ్దానం కాంగ్రెస్ అధ్యక్షతకు సంబంధించేవుంటుందా? శంకర్‌దయాళ్‌శర్మకు మంత్రిగా ప్రమోషన్ వస్తేతప్ప, అవకాశం లేదు. పి.వి.కి కాంగ్రెస్ అధ్యక్షతైనా అప్పటిమాట!

నిరాశోపహతుడైన రాజకీయవాది ఎప్పుడూ ప్రమాదకారుడుగా భావించబడుతుంటాడు. అటువంటివారు దేనికైనా తెగించవచ్చునని అధికారంలోవున్నవారి భయం. ముఖ్యమంత్రి వెంగళరావు పి.వి. పునరావాసానికి ఢిల్లీ నాయకులనుప్రార్థిస్తున్నారంటే ఆయనమీద ప్రేమతో కాదు; ఆయన ఇక్కడ తనకొక సమస్య కాకుండడానికేనని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. కారణం ఏదైనా కావచ్చు. ముఖ్యమంత్రికూడా పి. వి. పదవికోసం ప్రయత్నిస్తున్నారనేది వాస్తవమే. కాని పి.వి.కి కాంగ్రెస్‌అధ్యక్షతనేది వెంగళరావుగారికి ఎంతవరకు రుచిస్తుందో సందేహమే! వెంగళరావు- పి. వి. సఖ్యత ఎటువంటిదో లేదోకాని, మొన్న ఫక్రుద్దీన్ ఆలీ వీడ్కోలు సందర్భంలో విమానాశ్రయంలోని వి.ఐ.పి. ల. గదిలో వెంగళరావు-పి. వి.-బ్రహ్మానందరెడ్డి ఫక్రుద్దీన్ ఆలీతో ఒకే సోఫాలో ప్రక్క ప్రక్కన కూర్చొని చూపరులకు ముచ్చటగొలిపారు; ఫోటోలవారికి పనికల్పించారు.

—

# పంచాంగం

### శ్రావణమాసం

జూలై 20 తేది మొదలు ఆగస్టు 17 తేది వరకు శ్రావణమాసము.

### పుష్యార్కప్రవేశం

ఇందు సింహాంగారకదోషముచే మేఘ డంబర అల్పవృష్టి, ధాన్యాదులన్నిటికి ధర నిలకడ, దేశక్షోభమధికం.

### ముహూర్త తేదీలు

జూలై 24, 25 తేదీలు ముహూర్తములు

### పుష్యమికార్తె

జూలై 20 తేది పగలు 12-14 గంటలకు పుష్యమికార్తె ప్రవేశం.

### జూలై తిథులు

| | | | | |
|---|---|---|---|---|
| 20 శని | శ్రావణ శుద్ధ పాడ్యమి | | | |
| | | మ | 3-22 | గం. వ. |
| 21 ఆది | విదియ | మ | 12-43 | గం. వ. |
| 22 సోమ | తదియ | ఉ | 10-03 | గం. వ. |
| 23 మంగళ | చవితి | ఉ | 7-44 | గం. వ. |
| | పంచమి | తె | 5-23 | గం. వ. |
| 24 బుధ | షష్టి | రా | 3-03 | గం. వ. |
| 25 గురు | సప్తమి | రా | 2-24 | గం. వ. |
| 26 శుక్ర | అష్టమి | రా | 1-32 | గం. వ. |

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి




శ్రీ రేబాల
లక్ష్మీనరసారెడ్డిగారి
షష్టిపూర్తి
సందర్భంలో
మా హృదయపూర్వక
శుభాకాంక్షలు

**City Dress Home**
Textilers & Tailors
Trunk Road-Nellore
PHONE : 444



**WANTED**
**Immediately**

A Graduate Teacher for High and Matric classes to teach Mathematics (General and Composite) and also Science. Thorough knowledge of Mathematics is essential. Retired Teacher is preferred. Salary Rs. 100/-

Contact
**RAMESH**
**Tutorial College,**
Opp. Peta Bus Stand,
**ALLUR**
Nellore District.


### In the Court of the District Judge at Chittoor.

A S No 83 of 72

O. S No 239 of 1966
(D. M C, Chittoor)

1. T. M Ismail, 2. T. M Ibrahim. —Appellants

1. The Reliable Corporation, Bangalore, 2 Mehatab Begum, 3 Noorjahan Begum, 4. P Iqbal, 5. P. Ashraf, 6. Minor Dilhad, 7 Minor Shari'unnisa Begum. —Respondents.

Notice to respondents 1 to 7.

Take notice that the above named appellants have filed the above Appeal against the judgment and decree of the District Munsif's Court, Chittoor in O. S. 239 66 and the said appeal stands posted to 16—8—74. If you have any objection, you can appear on that date at 11 A. M. and if you fail, the matter will be decided in your absence.

—Md. Iqbal Hussain,
Advocate for Appellants.

### జమీన్‌రైతు చందా

| | |
|---|---|
| సంవత్సరం చందా | రు 20-00 |
| 6 మాసములకు | రు 11-00 |
| విడిప్రతి | 0-40 |

# శ్రీ లక్ష్మీనృసింహ మహాయజ్ఞము

### (నరసింహులుకొండ)

25-7-74 నుండి 3-8-74 తేదివరకు

విరాళములొసగిన, వాగ్దానముచేసిన మరికొందరు దాతలు:

ఆల్తూరు రామిరెడ్డి రు 1160 లు



### రు 580 లు. ఇచ్చినవారు

ఎస్. రామచంద్రారెడ్డి-నెల్లూరు
గునుపాటి సుబ్బరామిరెడ్డి కొత్తూరు
వేమారెడ్డి వెంకటసుబ్బారెడ్డి-పాపిరెడ్డిపాళెం
నాగారెడ్డి పేరారెడ్డి-పెద్దచెరుకూరు
గునుపాటి రామచంద్రారెడ్డి-నెల్లూరు
వి. వెంకయ్య (బస్సుఓనరు) రు 450లు.

### రు 350 లు. ఇచ్చినవారు

దువ్వూరు కృష్ణారెడ్డి-అల్లీపురం
అడపాల దేవకుమారరెడ్డి-నెల్లూరు
వెలంపల్లి వెంకటరమణయ్య-దిన్నె
పి. శివరామయ్య-నెల్లూరు
బి. వి. చలమారెడ్డి-బస్సు ఓనరు
హోటల్ ప్రసన్న
బి. సుబ్బరామిరెడ్డి-వైపాడు
కనుమూరు చినకృష్ణారెడ్డి-పొట్లపూడి
వ్రత్తి నరసింహం-నెల్లూరు
కె. రామమోహన్‌రెడ్డి-పొట్లపూడి
మెట్టు లచ్చారెడ్డి-పొట్లపూడి
దువ్వూరు శ్రీనివాసులరెడ్డి-కొత్తపాళెం
నాయుడు దశరథరామిరెడ్డి-నెల్లూరు

### రు 250 లు. ఇచ్చినవారు

వెల్లంపల్లి వెంకటసుబ్బయ్య-దిన్నె
చలమల బాలకోటారెడ్డి-చౌకచర్ల
మారంరెడ్డి చెంచురామిరెడ్డి-పాపిరెడ్డిపాళెం
పొక్కిరెడ్డి శేషురెడ్డి-అల్లీపురం
పొక్కిరెడ్డి రామమోహన్‌రెడ్డి-అల్లీపురం
సన్నపరెడ్డి దశరథరామిరెడ్డి-దిన్నదేవరపాడు

### బియ్యపు బస్తాలు ఇచ్చినవారు

| | |
|---|---|
| పిడూరు వెంకటసుబ్బారెడ్డి | 2 |
| వెంకటరమణా మిల్లు | 1 |
| రాజా వెంకటేశయ్య | 1 |
| మునగా రమణయ్య | 1 |
| పి. రమణయ్య | 1 |
| పచ్చిపులుసు రామయ్య | 1 |

తాతా కన్నయ్య (ఒంగోలు) రు 232 లు

### రు 216 లు. ఇచ్చిన దాతలు

బచ్చు శ్రీరాములుశెట్టి-కొరుటూరు
వేళపాళెం సుందరామిరెడ్డి-కొత్తపాళెం
పొత్తూరు అయ్యన్నశెట్టి-నెల్లూరు
అనుమాలశెట్టి వెంకటేశ్వర్లు-నెల్లూరు
మునుసూరు శ్రీరాములుశెట్టి-నెల్లూరు
నూనె శేషాచలంశెట్టి-నెల్లూరు
దేవిరెడ్డి కోదండరామిరెడ్డి-నెల్లూరు
వేణుంబాక వీరరాఘవరెడ్డి-తాళ్ళపూడి
పెండేల వెంకటసుబ్బమ్మ-నెల్లూరు
బుక్కా వెంకటసుబ్బారెడ్డి-కాగులపాడు
తిరివీడి వెంకటరత్నంశెట్టి-నెల్లూరు
తూపిలి వెంకటసుబ్బారెడ్డి-నెల్లూరు
ఈపూరు బాలకోటారెడ్డి-గుడ్లూరివారిపాళెం
వేనకూరు మోహనరామిరెడ్డి-అడ్వకేట్
వాసవి ఫైనాన్స్ కార్పొరేషన్
లక్ష్మి కమర్షియల్ సిండికేట్
సత్యనారాయణ ఫైనాన్స్ కార్పొరేషన్
విజయలక్ష్మి కమర్షియల్ ఫైనాన్స్
ధనలక్ష్మి కమర్షియల్ ఫైనాన్స్
రామకృష్ణా ఫైనాన్స్ కార్పొరేషన్
బాలాజీ ఫైనాన్స్ కార్పొరేషన్.

### రు 200 లు. ఇచ్చిన దాతలు

మునుసూరు రమణారెడ్డి-మునుసూరివారిపాళెం
దూతల చంద్రపతిరావు-కొడవలూరు
బత్తిన సుబ్బరామిరెడ్డి-పొట్లపూడి
పెమ్మారెడ్డి శ్రీనివాసులురెడ్డి-మామిడిపూడి.

### రు 150 లు. ఇచ్చిన దాతలు

మద్దాలి వెంకటకృష్ణయ్య-నెల్లూరు
బొమ్మిశెట్టి వీరభద్రయ్యశెట్టి-నెల్లూరు
యం. యస్. సుబ్రహ్మణ్యం-చంద్రశేఖర్
జట్టి రామగోపాల్‌రెడ్డి-రేగుంటపాడు
జట్టి రామిరెడ్డి-రేగుంటపాడు

### రు 116 లు. ఇచ్చిన దాతలు

ఇనుమర్తి రమణయ్య-సాత్ అములూరు
ఒట్టిగుంట వెంకయ్యనాయుడు-సాత్ అములూరు
రావర్ల సుబ్బానాయుడు-సాత్ అములూరు
మాలపాటి రమణయ్య-సాత్ అములూరు
సూతలపాటి సుందరరామానాయుడు-సాత్ అములూరు
దుగ్గిశెట్టి సుబ్రహ్మణ్యం-నవాబుపేట
డాక్టరు మధుసూధనశాస్త్రి
పద్మా కన్నయ్యనాయుడు
దొరస్వామి
కానరం రామారావు-అడ్వకేట్
గట్టుపల్లి సుబ్రహ్మణ్యం
కోడూరు వెంకురెడ్డి-శింగపేట
వెలంపల్లి కృష్ణయ్య-నెల్లూరు
చలువాది బాలయ్య-నెల్లూరు
బుంగపూరు రమణారెడ్డి-పొట్లపూడి
పగడాల రమణారెడ్డి-పొట్లపూడి
బిట్టిమూరు చిన ఆదిశేషారెడ్డి-పొట్లపూడి
పగడాల రఘురామిరెడ్డి-పొట్లపూడి
యినగాక శేషురెడ్డి-అల్లీపురం
పూండ్ల కృష్ణారెడ్డి-పొట్లపూడి
బండి దయాకరరెడ్డి-అల్లీపురం
కాటంరెడ్డి రంగారెడ్డి-కోవూరు
యరబాక కోటారెడ్డి-తాటిపర్తి
గొట్టిగుండాల బాపిరెడ్డి-విడవలూరు
నెల్లూరు గోపాలరెడ్డి-బత్తులపల్లె
తేగా దొరసానమ్మ-నెల్లూరు
తేగా పుష్పవేణమ్మ-నెల్లూరు
అబ్బూరు సుందరరామానాయుడు-బోగసముద్రం
పి. కోటారెడ్డి-నరసాపురం
మారంరెడ్డి రమణారెడ్డి-పొట్లపూడి
నాగారెడ్డి వెంకటసుబ్బారెడ్డి-కొరుటూరు
పి. రామప్రసాదరావు, ఆడిటర్-కొల్లూరు
సత్యనారాయణ-నెల్లూరు
చిరమన సుందరరామిరెడ్డి-పెనుబర్తి
డాక్టరు ఏ. వి. యస్. రామమూర్తి
కాటంరెడ్డి వెంకట్రామిరెడ్డి-కోవూరు
యల్. రాధాకృష్ణారెడ్డి-కోవూరు
వేమారెడ్డి జానకిరామిరెడ్డి-కోవూరు
దువ్వూరు సుందరరామిరెడ్డి- రామనపాళెం
చెన్నారెడ్డి చెంచురామిరెడ్డి-కలివెలపాళెం
మావులూరు ఈశ్వరమ్మ-కలివెలపాళెం
సన్నపరెడ్డి కృష్ణారెడ్డి-కోవూరు
గండవరపు వెంకటసుబ్బారెడ్డి-మహాలక్ష్మీపురం
బుర్రా దామోదరరెడ్డి-నెల్లూరు
అల్లంపాటి రామిరెడ్డి-అల్లూరు
వేగూరు సుబ్బానాయుడు-తలమంచి
తూపిలి వెంకటసుబ్బారెడ్డి-కోడూరు
సెవన్‌హోమ్ - చిలకలూరిపేట
బెజవాడ రామచంద్రారెడ్డి-కుడితిపాళెం
బదరీనాథ్ రైసుమిల్లు-త్రోవగుంట
కొవ్వూర్తి వెంకయ్య-నెల్లూరు
తూపిలి సుబ్రామిరెడ్డి-కోడూరు
సుంటూరు శ్రీహరిరావు-పిడతాపోలూరు
ఏన్. వేణుగోపాలరెడ్డి - మహాలక్ష్మీపురం
యరబపల్లి సుధాకరరెడ్డి-నెల్లూరు
శిఖాకొల్లు సుబ్బారావు- శింగరాయకొండ
పొన్నూరు రాధాకృష్ణయ్య-శింగరాయకొండ
దక్కా సత్యనారాయణగుప్త - కావలి

(కొరవ దాతలు మరువారం)

మహాయజ్ఞము 25వ తేది ప్రారంభమగుచున్నది కావున వాగ్దానం చేసిన వదాన్యులు తమవిరాళములను త్వరలో చేర్పించి రశీదు పొందప్రార్థన.

—మహాయజ్ఞ కార్యనిర్వాహక సంఘము.

# రెండు చిత్రాలు

★ కృష్ణవేణి: మధుసూదనరావు దర్శకత్వం, వాణిశ్రీ నటన ఉన్నతశిఖరాల నందుకున్నాయి!

★ స్త్రీలను ఆకర్షించే 'రాధమ్మ పెళ్లి'

### "కృష్ణవేణి"

గోపీకృష్ణమూవీస్‌వారి 'కృష్ణవేణి' చిత్రం పత్రికా ప్రతినిధులకు చూపించారు. కన్నడంలో ఉత్తమచిత్రంగా ప్రశంసలందుకున్న 'శరపంజర' ఈ చిత్రానికి మూలం. కన్నడంలో పుట్టన్న దర్శకత్వం వహించగా, తెలుగులో ఈ చిత్రానికి వి. మధుసూదనరావు దర్శకుడు. కన్నడంలో హీరోయిన్ కల్పన తెలుగులో వాణిశ్రీ.

కన్నడంలో పుట్టన్న 'అంబీ సెంబి మెంట్' కథను ఎన్నుకుని దాన్ని ఎంతో చాకచక్యంగా ఆపాత్రపై సానుభూతి కలిగేట్లుగా మలుచుకవస్తాడు ఆ నేర్పరితనం అభినందనీయం.

ఈ కృష్ణవేణి పాత్ర కూడా అంబీ సెంబి మెంట్‌కాదే. అయితే అది తెరమీద చెప్పినతీరు గొప్పగావుంది. పెళ్ళికాకముందే ఒక దుర్మార్గుడు ఆమె శీలాన్ని అపహరించాడు. అకస్మాత్తుగా జరిగిన ఆ సంఘటనతో ఆమెకు మనస్సాంచల్యం కలిగింది. వైద్యం చికిత్సలే, ఈ సంఘటనను ఆమెకు స్మరణకు తీసుకురాకుండా సంచరించమని తండ్రికి సలహా ఇస్తారు. తండ్రి కూడా ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తాడు. చిత్రమేమంటే– అసలు కృష్ణవేణికే ఆ సంఘటన గుర్తులేదు!

ఇది కృష్ణవేణి పాత్రకు బ్యాక్‌గ్రౌండ్. క్రమేణా ఆమెకు మూర్తి అనే యువకునితో పరిచయం కలగటం, పెళ్ళి చేసుకోటంకూడా జరుగుతుంది. ఇద్దరు మగపిల్లల్ని కంటుంది. రెండోకాన్పులో ఆమెకు నరాల బలహీనత ఏర్పడి గతస్మృతి కలుగుతుంది. ఆమె శీలాన్ని కోల్పోయిన సంఘటన మెరపులా మెరుస్తుంది. ఆమెకు పిచ్చిపట్టినట్లవుతుంది. భర్త పిచ్చాసుపత్రిలో చేరుస్తాడు. కొన్నాళ్ళకు గుణమైయించికి పంపుతారు; పంపేముందు డాక్టర్ చెప్తాడు– ఆమెకు ఏమాత్రం కష్టంకలగకుండా ప్రవర్తించవని. ఈసారి పిచ్చి అలాగే అరిగితే ప్రాణహాని కలుగుతుందని కూడా చెప్తాడు.

ఆస్పత్రినుంది డిశ్చార్జిచేసి తీసుకు వచ్చేముందు డాక్టరువల్ల తెలుసుకుంటాడు మూర్తి–అసలు రహస్యాన్ని.

అప్పట్నుంది ఆమెను క్షమించలేక పోతాడు. అంతకుముందున్న ప్రేమ, ఆదరణ అతని లోపించాయి. ఇంట్లో వారంతా తనను పిచ్చిదాన్నిగా చూస్తున్నారని బాధపడుతుంది కృష్ణవేణి.

చిత్రం పతాకస్థాయికి వచ్చేసరికి కృష్ణవేణి ఉన్మత్తురాలవుతుంది. ఆమె కాళీరూపందాలస్తుంది. ఆ ఆవేశంలో ఆమెకు పిచ్చిపట్టి భర్త పాదాలపైబడి ప్రాణాలు వదల్తుంది.

టూకీగా 'కృష్ణవేణి' కథయిది. ఈ కథను తెరకెక్కించటంలో దర్శకుడు మధుసూదనరావు ప్రతిభ కనిపిస్తుంది. వాణిశ్రీ నటన ఉన్నత శిఖరాలనందుకుంది. కాని చిత్రం రెండవభాగంలో ఆమె నిజంగా పిచ్చిదా? కాదా? అనే సంశయం కలిగేట్లుగా నటించింది. నిజానికి ఆమె పిచ్చిది కాదు. పిచ్చినయమై ఇంటికి వచ్చింది. ఇంట్లోవాళ్ళనుకుంటారు పిచ్చిదని. కాని ఆమెకాదు. ఈ స్పెషిఫికేషన్ వాణిశ్రీ నటనలో కనిపించలేదు.

కృష్ణంరాజు ఈ చిత్రంలో బాగా నటించాడు కలర్‌ఫోటోగ్రఫీ బాగుంది. మొత్తానికి బాగా ఖర్చు చేసి తీశారీచిత్రాన్ని. ఇలాంటి కథలను, ట్రాజిడీలను తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారా అనే సందేహం కలగకపోదు. చూద్దాం!

### బ్రహ్మానందరావు

### రాధమ్మ పెళ్ళి

దాసరి నారాయణరావు దర్శకత్వంలో తయారైన 'రాధమ్మ పెళ్ళి' చిత్రాన్ని చూశాను. బరువైన సన్నివేశాలను పేర్చి రూపొందించి, ప్రేక్షకులు ఆకట్టుకోటంలో దాసరి నారాయణరావు ఒక ఫార్ములా నుకని పెట్టారు. సంఘటనలు వాటంతటవి దొర్లినట్లుగా కనిపించవు కావాలని దర్శకుడు దొప్పించినట్లుగా వుంటాయి. అయినా

—కొరవ 8 వ పేజీలో

# ప్రశ్నోత్తరావళి

ఎం. ఎస్. కుమార్ నెల్లూరు

కృష్ణ 'దేవదాసు' ఏడుతిర్గుతిని కాల్చేశారట. ఎందువల్ల?

★ శుద్ధ అబద్ధం. అసలు 'దేవదాసు' నిర్మాణమే ప్రారంభంకాలేదు.

ఎం అమరికుమార్ నెల్లూరు

'శేనెమనసులు' చూడాలనివుంది. రెండో సారి విడుదలకాదా?

★ నవయుగ ఫిలింస్, విజయవాడ వారికి రాయండి.

ఎ. ఎ. రెడ్డి రేహటి (ఎం పి)

సినిమా ఆర్నమెంట్‌లో మీరుపెద్దవారు; మీమీద విమర్శనస్తే ఏమి సమాధానమిస్తారు?

★ నేను ఎంతోమందిని విమర్శిస్తుంటాను. నన్ను విమర్శించినందువల్ల నేను బాధపడటందేనికి? ఆ విమర్శలో వున్న సత్యాన్ని గ్రహించగలిగితేచాలు!

ఎం నంసారావు రేహటి (ఎం. పి.)

శోభన్‌బాబు స్థాయిపెంచింది. 'మానవుడు–దానవుడు' అన్నారు మీరు. 'పీరాభిమన్యు' అంటాన్నేను. అవునా?

★ కాదు. 'పీరాభిమన్యు' నాటికి శోభన్‌బాబు పరిస్థితి ఇంతగాలేదు.

జి వి. రమణనాయుడు బాపట్ల

'తులసి'ప్రొజెక్షన్స్‌లో మీపేరు చూడాము. ఆ చిత్రానికి మీరేపని చేశారు?

★ ప్రొడక్షన్స్.

పి. భాస్కరయ్య వెలగంటిపాళెం

గీతాంజలికి పెళ్ళికాలేదుకదా, బిడ్డనెట్టా కన్నది?

★ భర్త వున్నాడు కాబట్టి గర్భనతి కాగలిగింది. కాని యింకా చట్టరీత్యా భర్త పేరు బయటపెట్టే అవకాశంలేదు.

జి వి. సుబ్బాశాస్త్రి మహమ్మదాపురం

'బంగారుకలలు'లో వహీదారహ్మాన్ గొంతు సొంతమేనా? ఆమె ఆంధ్ర యువతా?

★ వహీదా ఆంధ్ర యువతే అయినా బొంబాయి మార్కెట్‌లోపడి తెలుగు స్వప్నం మాబ్బాదశేకపోయింది.'బంగారు కలలు'లో ఆమె వాయిస్ డబ్ చేశారు!

ఎస్. వెంగళరెడ్డి రేహటి (ఎం. పి)

'పల్లెపడుచు'లో నటిస్తున్న గోవు–లక్ష్మి ఎవరిది? దానికి అన్ని విద్యలెవరు నేర్పారు?

★ అది దేవర్ ఫిలింస్ వారిది. దానికి ఒక ట్రైనర్ ఉన్నాడు నేర్పటానికి.

ఎం చంద్రారెడ్డి ఎం. ఎస్ పాళెం

'అల్లూరి సీతారామరాజు' లోని ఫిరంగులు నిజమైనవేనా?

★ నిజమైనవే.

ఎస్ ఆర్. గఫూర్ సూళ్ళూరుపేట

ఒక్కనేని విరచించుకుంటాడా?

★ విరచించటంలేదని ఆయన ఖచ్చితంగా చెప్పారు.

ఐ. దయాకరరెడ్డి బుచ్చి

నాగేశ్వరరావు ఒకసారి ఉత్తమ నటుడుగా ఎన్నికైనప్పుడు ఒక సభలో 'నాదిండులు, గంతులకు ఉత్తమనటుణ్ణిగా ఎన్నిక చెయ్యడం హాస్యాస్పదం'–అన్నాడట. ఇంకో సభలో 'గంతులు మాత్రం నటన కాదా?' అన్నాడట. 'నాకు దేవశ్రీదేవి పెద్దయిన తర్వాత ఆమె ప్రక్కన నాయకుడుగా నటించాలనివుంది' అన్నాడట; రోజారమణితో నటించడానికి నిరాకరించాడట.దాసరి నారాయణరావు చిత్రాల్లో నటించాలని వుండంటాడు; నిర్మాతలు తోకే కాల్‌షీట్లు యివ్వరు. రిస్కైర్ అవుతా నంటాడు; జీవితాంతందాకా నటిస్తానంటాడు. అక్కినేని మాటలకు అర్థాలే వేరులే అనుకోవాలా?

నాగేశ్వరరావు అభిప్రాయాలు మార్చుకుంటున్నాడు. మొదట్లో రిస్కైర్ అవుదామని అనుకున్నాడటగాని యిప్పుడు ఆ అభిప్రాయంలేదు అని ఖచ్చితంగా చెప్పాడు.

ఐ. సుబ్బారావు సూళ్ళూరుపేట

జీవితాశయం, తాతమ్మకల విడుదల ఎప్పుడు?

★ 'జీవితాశయం' చిత్రానికి పంపిణీదారులు దొరికినట్లులేదు. 'తాతమ్మకల' ఆగస్టులో విడుదలవుతుందంటున్నారు.

టి. కృష్ణ తెట్టు

గిరిజ, సన్యాసిరాజు ఇప్పుడేమైనా చిత్రం తీస్తున్నారా?

★ సన్యాసిరాజు మద్రాసు వదలి వెళ్ళిపోయాడు. గిరిజకు చెప్పుకోదగ్గ వేషాలు రావటంలేదు. ఒకసారి పడిపోయిన కారు మళ్ళీ వెలగటం చాలా అరుదు.

ఆర్. బాలసుబ్రహ్మణ్యం సూళ్ళూరుపేట

మన హీరోలను మూడతలువడ్డ ముసలని విమర్శిస్తుంటారు; మరణిస్తే ఒక గొప్ప నటుణ్ణి కోల్పోయాము అంటారు. బ్రతికి వుండగా విమర్శించడం, చస్తే పొగడ్డమానా?

★ వాళ్ళు నటులుకాదని ఎవరంటారు? కొత్త ముఖాలు రావాలని ప్రతివారూ కోరుకుంటారు. లేకపోతేపరిశ్రమవిస్తృతం కాదు.

సిహెచ్ పెంచలరెడ్డి అనంతసాగరం

'భక్తతుకారాం'లో 'మనామనా సుందరా'ను మంటపాల శీఘ్ర జ్వరం వుంటగా పాడాడట. నిజమేనా?

★ ఔతయోక్తి!

కె. వెంకారెడ్డి కందుకూరు

లక్ష్మి తన భర్త భాస్కరన్‌కు గుడ్‌బై కొట్టిన తర్వాతనే జయంతికి ఇన్‌ఫిక్షన్ వచ్చి పేరెడి గుడ్‌బై చెప్పించడట. వాళ్ళిద్దరూ సరదాగా వుండికదూ?

★ భర్తను మార్చటం సరదా అంటే ఎలా? మార్చేందుకు వారికి బలమైన కారణాలుండొద్దు కదా!

షేక్ ఆరబ్‌భాష కుడితిపాళెం

నాగేశ్వరరావు వాణిశ్రీ కలిసి నటించే చిత్రం వుందా?

★ నాకు వచ్చే కార్డులన్నింటికి సమాధానాలివ్వాలంటే సాధ్యంకాదు. అయినా మీరు యిలాంటి చచ్చు ప్రశ్నలు వేసి సమాధానాలు అడిగితే ఎట్లా?

పి వి శేషారెడ్డి బుచ్చి

'బంగారుకలలు'లో శోభగిరిని హత్య చేసినట్లు కోర్టులో ఒప్పుకొన్న పురుషోత్తం బోనులో ఎక్కకుండా చెప్తాడే తప్పుకదా?

★ మన సినిమాల్లో కోర్టు సీనులు కోర్టులో జరిగేట్లుగా ఉంటున్నాయి గనుకనా?

కె. మల్లేశ్వరరావు నెల్లూరు

రామారావు తన ఇష్టానుసారం నటిస్తాడట, నిజమేనా?

★ ఈ రోజుల్లో డైరక్టర్లు హీరోలకు చెప్పేంతగా ఎక్కడుంటున్నారు?

ఎ పద్మనాభరావు నెల్లూరు

అంత ఆర్భాటంగా తీసిన 'అందరూ దొంగలే' కంటే సింపుల్‌గా, మంచి హాస్యంతో, పాఠనంతో నిర్మించిన 'నీతి-నిజాయితీ' బాగుంది. మీరేమంటారు?

★ కాని 'అందరూ దొంగలే'లో ఉన్న స్పీడ్ 'నీతి-నిజాయితీ'లో ఎక్కడుంది?

టి. వి. శ్రీనివాసమూర్తి బుచ్చి

రామారావు నాయకుడుగా విశ్వేశ్వరరావుతీసే సినిమాస్కోప్ 'కంచుకాగడా'కు ఎంత వ్యయమవుతుంది?

★ ఆ చిత్రం అసలింతదాకా ప్రారంభించనేలేదు.

జి. పెంచలయ్య పామూరు

చిత్రాల్లో ముద్దులుంటే బాగుంటుంది కదూ?

★ ముద్దుల్ని మించిన రేప్ దృశ్యాలే వుంటున్నాయికదా? ఇంకా మీరు తృప్తిగా లేదా?

——

### ప్రశ్నలను....

పాఠకులు ప్రశ్నలను ఈక్రింది అడ్రసుకు పంపాలె

కొలను బ్రహ్మానందరావు

7–నాగేశ్వరరావు రోడ్డు.

టి. నగర్ మద్రాసు- 17.


## రవి ట్యూటోరియల్స్

ముత్తరాజు గోపాలరావుపిళ్ళ.

ట్రంకురోడ్డు — నెల్లూరు.

అనుభవజ్ఞులైన ఉపాధ్యాయవర్గముచేత కాం., బి ఏ., బి. ఎస్సీ., ఇంటర్, మెట్రిక్, 10th క్లాసులకు ఉత్తమశిక్షణ యివ్వబడును. ఉద్యోగులకు రాత్రిక్లాసులు కలవు. ప్రైవేటుగా ఇంటర్ పరీక్ష వ్రాయగోరువారు ప్రిన్సిపాల్‌తో సంప్రదించండి.

ఇది టైప్ రైటింగ్, షార్ట్‌హ్యాండ్, అకౌంటెన్సీలయందు ఉత్తమ శిక్షణనిచ్చు గవర్నమెంటువారిచే గుర్తింపబడిన

**రవి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కామర్సు**

వారి అనుబంధ సంస్థ.


### అత్మకూరు గ్రామపంచాయతి

## టెండరు నోటీసు

Roc No. 228/74-A. Dated 16-7-74

నెల్లూరుజిల్లా, అత్మకూరు గ్రామపంచాయతికి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే తే 29–7–74 ది మధ్యాహ్నం 3 గంటలవరకు ఈదిగువ పేర్కొన్న వస్తువులు సప్లయిచేయుటకు సీల్డుటెండర్లు కోరబడుచున్నవి. దాఖలుచేయబడిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 3–30 గంటలకు టెండరుదార్ల యెదుటగాని వారిచే అనుమతిపొందినవారి యెదుటగాని తెరువబడును. సదరు వస్తువులకు ఈ క్రింద చూపబడిన డెపాజిట్టు చెల్లించి రశీదుపొంది, సదరు రశీదును టెండరుతో దాఖలుచేయవలెను. టెండరు షరత్తులు, మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలిసికొనవచ్చును.

| నెం. | వివరము | చెల్లించవలసిన డెపాజిట్టు |
|---|---|---|
| (1) | 1974–75 సంవత్సరమునకు ప్రకాశోగ్య సిబ్బందికి, మినియలు సిబ్బందికి కాకి యూనిఫారములు సప్లయిచేయుట– | రూ 30/– |

సి. వి. సుబ్రహ్మణ్యం,
కార్యనిర్వహణాధికారి.

పెట్టుబడి, వసతి, తెగువ
వున్నవారు పెంచతగిన పైరు

# పుట్టగొడుగు

## పొలం అక్కరలేదు; ఇల్లుచాలు!

ఒక లక్షరూపాయలు పెట్టుబడి పెట్ట గలిగితే నెలకు రూ. 3000. ఇచ్చే పంట ఒకటివుంది. అదే పుట్ట (కుక్క) గొడుగుల పైరు. దీనికి పొలం అక్కరలేదు. ఇంట్లోనే పెంచవచ్చును దీనిలో కులాల గొడవ లేదు; అనావృష్టి బెడదలేదు.

ఇంతవరకు జపాను, అమెరికావంటి దేశాల ఉష్ణప్రాంతాలకు పరిమితమైవుండిన ఈ పైరు పరిశోధనల ఫలితంగా మనదేశానికి వ్యాపించింది. కాయకూరగాను, ఇంకా అనేకపదార్థాల తయారీలోతోడ్పడేదిగాను, అధిక మాంసకృత్తులు కలదిగాను, బహు రుచికరమైనదిగాను పేరొందిన ఇది మన దేశంలోకూడా ప్రజాదరణకు పాత్రమవుతూంది.

### ఎఫ్. ఐ. యు.


మన దేశంలోని హిమాచల, ఉత్తర ప్రదేశాలలోని ఉష్ణప్రాంతాలు పుట్టగొడుగుల పెంపకానికి అనువైనప్పటికీ దేశంలో ఎక్కడైనా దీనిని పెంచవచ్చును. అయితే ఉష్ణోగ్రతను నియంత్రణం చేయవలసి వుంటుంది. దీనిని దిబికిన సేంద్రియపు పదార్థంతో (మట్టితోకాదు) ప్రత్యేక పరిస్థితులలో పెంచవలసివుంటుంది.

ఉన్న ఎన్నోరకాలలో అధికంగా దిగుబడినిచ్చేది 'అగేరికస్ బైస్పోరస్' అన్నరకం. ఏడాదికి నాలుగుపంటలు పండించవచ్చును సరిగ్గా సాగుచేస్తే ప్రతి చ॥ మీటరునుండి 6-10 కిలోల పుట్టగొడుగులను పొందవచ్చును. వాటికి బజారులో కిలోకు పదిరూపాయలు గిడుతుంది. ఇట్లా చ॥ మీటరుకు 60-100 రూ. లబిచ్చే పైరు ఇంకేదీ ప్రపంచంలోనే లేదు.

పుట్టగొడుగుల పెంపకానికి పక్కాగా గాని, తాత్కాలికంగాగాని 450 చ. మీ. వైశాల్యంగల ఇల్లుగాని, శాలగాని నిర్మించాలి. దీనిలో 200 చ. మీ. వైశాల్యంగల కాంక్రీట్ వేదిక నిర్మించాలి. ఆరుగురు సహాయకులు కావాలి.

ఈ శాలలో బాగా గాలి వెలుతురూ వుండాలి, పొడిగా వుండాలి. తలుపులకు కిటికీలకు తెరపలు బిగించాలి. ఈ శాల నిర్మాణానికి, నీటికీ, విద్యుచ్ఛక్తివంటి వాటికి కలిపి పెట్టుబడిలో 90 శాతం ఖర్చవుతుంది.

100×50 సెం.మీ. వైశాల్యంగలమళ్లల్లో గాని, చెక్కపళ్ళాలలోగాని, షెల్ఫులవంటి వాటిలోగాని పుట్ట గొడుగులను పెంచవచ్చును. కంపోస్టు నిండిన పళ్ళెలలో పుట్టగొడుగుల విత్తనాలను (దీనిని 'స్పాన్' అంటారు) కలిపి, నెమ్మదిగా ఒత్తాలి. 2½ పళ్ళాలకు సరిపోయే ½ లీటర్ సీసాడు స్పాన్ ధర 3 రూ. ఈ స్పాన్‌ను 'మష్‌రూం రీసర్చి లేబొరేటరీ, సోలన్, హిమాచల్ ప్రదేశ్ నుండి పొందవచ్చును. మెత్తగా పొడిచేసిన బంకమట్టి, ఇసుక, రంపపు పొట్టు సమానమైన పాళ్ళల్లో కలిపిన 'కేసింగ్' మిశ్రమాన్ని, ఆ తర్వాత, ఆ పళ్ళాలలో 2.5 సెం. మీ. మందాన వేయాలి. అవసరమైనప్పుడెల్లా సన్నని ముక్కు (నాజిల్) గల గొట్టంతో నీరు చిలకరించి ఆ మడులను తడుపుతూ వుండాలి. 'కేసింగ్' వేసిన మూడు వారాలకు తలలు మొలుస్తాయి గొడుగు ఇంకా 'కాడ'కు గట్టిగా అతుక్కుని వుండగా కోయడానికి అదను. బజారు గిరాకీనిబట్టి ఉదయానగాని, సాయంకాలానగాని కోయాలి. ఏపూట కాపూట కోస్తే తప్ప తాజాగా వుండవు. తాజాగా వుండకపోతే పై 'గొడుగు' విచ్చుకుంటుంది; ఇది కొనే వారికి నచ్చదు. కోసిన వెంటనే అమ్మలేని పక్షంలో కొన్నిరోజులపాటు పుట్టగొడుగులను రెఫ్రిజిరేటర్‌లో వుంచవచ్చును.



గొడుగు విచ్చని పుట్టగొడుగులు

పుట్టగొడుగులను బూజు తెగులు, ఈగలు, నెమటోడ్లువంటి చీడల, తెగుళ్ళ నుండి రక్షించాలి. శాలను శుభ్రంగా వుంచాలి.

ఈ పైరు వలన ఆదాయం పరిస్థితులను బట్టి మారుతుంటుంది. ఉన్నవసతులతో పుట్టగొడుగులను పెంచే చిన్న రైతులు తమ పెట్టుబడి మీద 80-90 శాతం ఆదాయం సంపాదించవచ్చును. కంపోస్టు, శాల, సహాయకులు ఆదివరకే వున్నవారు 'తీరిక వేళల' వృత్తిగా దీనిని పెంచితే నూటికి నూరటన్న ఎక్కువ ఆదాయం వుంటుంది.

కాని పుట్టగొడుగుల పైరును సక్రమంగా చేపట్టాలి అంటే భారీపెట్టుబడి కావలసిన మాట నిజమే. అయితే ఆదాయమూ 'భారీ' గానే వుంటుంది. రోజు రోజుకు గిరాకీ పెరుగుతున్న ఈ పైరును పెంచడానికి వసతి, తెగువ ఉన్నవారు ముందుకు రావలసిన తరుణం ఇదే!

—

అధిక పంటనిచ్చే
కొత్త వరిరకం

# మధు

బెంగుళూరులోని వ్యవసాయ విశ్వ విద్యాలయమువారు 'మధు' అనే పేరుతో 'ఎమ్. ఆర్. 136' అనే మేలైన వరి రకాన్ని విడుదల చేశారు. ఇది 115 నుండి 120 రోజులలో కోతకు వస్తుంది.

1970 లో ఖరీఫ్ ఋతువులో జరిపిన పరిశీలననుసరించి 'మధు' వరిరకం ఎంతో మేలైనదని తేలింది. హైదరాబాద్‌లోని అఖిలభారత సమన్వయీకృత వరి అభి

### ఐ. సి. ఏ. ఆర్.

వృద్ధి పథకము క్రింద 1971 రబీ పంట కాలమునుండి 1972 ఖరీఫ్ పంటకాలము వరకు 11 జిల్లాలలో జరిపిన పరిశీలనల ననుసరించి ఫలితములు ఎంతో సంతృప్తికరంగా వున్నట్లుతేలింది. 1971 సంవత్సరపు దాళవాపంట కాలములో మైసూరులోని తుంకూరు జిల్లాలో దీనిని పండించగా 'రత్న' వరిరకం కంటె 17 నుండి 40 శాతము ఎక్కువపంట నిచ్చినట్లు కనుగొనబడింది. 1972 లో దాళవాపంటగా దీనిని కోలార్‌జిల్లాలో పండించిచూడగా 'జయ' వరిరకం కంటె ఇది 29.6 శాతము ఎక్కువ పంటనిచ్చినట్లు తేలింది. 'మధు' వరిరకం శీఘ్రముగా కోతకు వచ్చుటచే వర్షాభావ పరిస్థితులలోకూడా ఇది మంచి పంటనిచ్చే అవకాశమువుంది.

ఉష్ణోగ్రత తక్కువగావుండి, చెరువులు, కాలువల ద్వారా నీటిపారుదలవసతి కలిగిన ప్రాంతములలో ఆలస్యముగా ఊడ్చినా, పరిమితమైన నీటి సరఫరాతో మంచిపంట నిస్తుంది. కాని, ఐ ఆర్-8, జయ వరి రకములు ఆలస్యముగా నాటినట్లయితే పంట విపరీతముగా తగ్గిపోతుంది.

మధు వరినారును అతి దగ్గరగా నాటుటవలన ఎక్కువ పంటనిచ్చే అవకాశం వుంటుంది. కర్నాటక రాష్ట్రములోని వరి పరిశోధనా కేంద్రములో గడించిన అనుభవమునుబట్టి ఈ రకం మొక్కలమధ్య దూరము సెం. మీ. 15×10 లు వుండునట్లు నాటుటమంచిదని కనుగొనబడింది. ఎరువులను పరిమితముగావేసినా, ఈరకం మంచి ఫలితాన్నిచ్చింది.

కర్నాటక రాష్ట్రములోని అన్ని ప్రాంతములలోను దాళవాపంటగా ఈ కొత్తవరి రకమును లాభదాయకముగాపండించుటకు సిఫార్సుచేయబడింది. ఆంధ్రరాష్ట్రములో కూడా కర్ణాటకలోని భూసార-వ్యవసాయ పరిస్థితులు కలిగిన ప్రాంతములలో మధు వరిరకమును వ్యవసాయ విస్తరణశాఖవారి సలహాతో లాభదాయకంగా పండించవచ్చును.

—

# గ్రంథ సమీక్ష

## తిమిరంతో సమరం

దాశరథి

(మహాంధ్ర ప్రచురణలు,
90- సి. వెంకటాచలమొదలి వీధి,
మద్రాసు-14. వెల: రు. 3 లు.)

1966 లో వెలువడిన 'కవితాపుష్పకం' నాటినుండి వేచియున్న దాశరథి కవితాభిమానులకు, 1974 లో దాశరథి మంచి కానుకనే యిచ్చాడు. 'తిమిరంతో సమరం' భావగాంభీర్యం, పదసౌష్టవాలు పెల్లుబుకుతున్న కవితాస్రోత. ప్రతిమాటలో పదునుంది. ప్రతి తలపులో చైతన్యముంది. నీరసత్వం, నిస్పృహ యత కానరావు.

### జస్టిస్ డి. చిన్నపరెడ్డి

దీనత్వం, ఆశాభావం గోచరిస్తాయి. ఈ కవితాసంపుటి ప్రధానవస్తువులు శాంతి, సామ్యవాదాలు. 'రావమ్మా శాంతమ్మా' మొదలుకొని తుదిదాకా, ప్రతిగీతంలోనూ కవి విశ్వమానవశాంతికోసం తన ఆరాటాన్ని అభిలాషనీ వ్యక్తపరుస్తాడు. మానవ రాక్షసుల క్రౌర్యాలకు భయపడి, నైచ్యాలకు ఖిన్నపడి, "రానని మారాము చేయకు, ఎన్నడూ రాననబోకు" అని దైన్యంగా అర్థిస్తాడు, "సమరానికి సమాధివై, నరహంతల విరోధివై" రమ్మని హెచ్చరించి, "స్వాగతమో శాంతమ్మా" అని ఆహ్వానిస్తాడు "సమర రాక్షసి నశించాలి, శాంతిదేవత హసించాలి" అని ఆదేశిస్తాడు. "అణ్వస్త్రం వివస్త్రయై, అవమానం పొందాలి" అని బాంబులపై, అణుబాంబులపై తనఅసహ్యం వెళ్ళగక్కుతాడు. "సరస్సులో జలవలయాలు, ఉషస్సులో హిమవలయాలు, మనస్సులో విషవలయాలు", "ఈ వలయాలు జగతిపాలిటి ప్రళయాలు" అని, ఈ వలయాలు ఛేదించి మీ కర్తవ్యం నెరవేర్చండి అని రచయితలను, గాయకులను ప్రబోధిస్తాడు. 'సమైక్యాంధ్రము', 'ఒక్క తెలుగు-ఒక్క వెలుగు'ల్లో ఆంధ్ర తెలంగాణాలు రెండుకాదు, ఒకటేనంటూ 'ఒకదేహం, ఒకగేహం, ఒకదేశం మనది' అని ఘోషిస్తాడు. నియంతలమీద, నియంతృత్వం మీద, హింసమీద, హింసావాదులమీద, నల్లదొంగలమీద, కపటసన్యాసులమీద, తప్పు రాజకీయవాదులమీద, మాటలుడిగల మీద, అసత్యప్రమాణాలమీద, సంకుచిత భావాలమీద, అజ్ఞానంమీద, పెన్నే గన్నుగా తిమిరంతో సమరానికి దిగాడు. కానీ ఈ సమరంలో పెన్ను జేబులోపెట్టి, గన్ను చేపట్టడానికి సిద్ధమేనని వ్యక్తపరిచాడు. దాశరథి నాటికీ, నేటికీ చైతన్య సారథే.

—


R. M. P. గవర్నమెంటు
వైద్య రిజిస్ట్రేషన్ల కొరకు
మాతో సంప్రదించండి
జయా ప్రజావైద్యశాల
చినగంజాం - ప్రకాశంజిల్లా.

బలాదిలేహ్యం
నరముల బలహీనత, గుండెదడ, నిస్సత్తువ, బ్లడ్‌ప్రెషరు, మొ॥ పోగొట్టి బలము, వీర్యశక్తి, రక్తవృద్ధి, విర్యవృద్ధిని కలిగించును.
400 గ్రాముల సీసా రు 14-50 లు
200 గ్రాముల సీసా రు 7-50 లు
అన్ని మందులషాపులలో దొరకును
జనార్దన ఆయుర్వేదనిలయం
కలువాయ (పోస్టు) నెల్లూరు (ఆం.ప్ర)


## ప్రకటన

ప్రకాశం జిల్లా, కందుకూరు తాలూకా, దారకానిపాడు గ్రామములోనివారికి. దుట్టు ప్రక్కల యితర గ్రామాదులలో వుండు యావన్మందికి మా కక్షిదారైన దారకానిపాడు గ్రామకాపురస్థుడున్నూ అగు బెల్లంకొండ వుల్లయ్య కుమారుడు బెల్లంకొండ కొండయ్య తెలియచేయడమేమనగా- మా కక్షిదారునకు వుండుకొన్న యావత్తు భూములున్నూ, ఇండ్లున్నూ, చరాస్తిన్నీ మా కక్షిదారునియొక్క స్వార్జితపు ఆస్తి అయివున్నదనిన్నీ, అతని పెద్దకుమారుడగు బెల్లంకొండ నరసింహా గ్రామస్వోత్రైజాదమాడుచూ వ్యభిచారవృత్తిలో తిరుగుచూ వున్నాడనిన్నీ, అందునిమిత్తమై సదరు నరసింహా తాటలుచేసినను ఏ ఒక్కటిన్నీ మా కక్షిదారుని తాలూకు ఆస్తి జవాబుదారి కాదనిన్నీ, అతనికి ఋణము ఏవ్వరు నూ యివ్వకూడదనిన్నీ, అట్లు యిచ్చిననూ మా కక్షిదారుని ఆస్తిని బద్ధపర్చదనిన్నీ యీ ప్రకటనవల్ల తెలియచేయడమైనది.

బెల్లంకొండ కొండయ్యయొక్క అడ్వకేటు
డబ్ల్యు. వెంకటరమణయ్య
అడ్వొకేటు-కావలి.

గూడూరు డి॥ ముః కోర్టులో
ఐ. ఏ. 15/1971 కె. ఓ. ఎస్. 216/1969
అముదాల జయరామిరెడ్డి -డి హో.
మనుబోలు కోటమ్మ -జె. డి.

—యాలం ప్రకటన—

ఈ నెంబరున పిటిషనరు (డి. హో.) డిక్రీబాకీ మొత్తము వసులురాలను రాబట్టుకొనుటకుగాను యీ క్రింద వివరింపబడిన రెస్పాండెంటు (జె. డి.) తాలూకు స్థిరాస్తిని తే 26-8-1974 దిన పగలు 10 గంటలు మొదలు సాయంత్రం 5 గంటల లోపల పై కోర్టువారియెదుట బహిరంగముగా యాలం జరుపబడును.

—షెడ్యూలు—

నెల్లూరుజిల్లా, గూడూరు తాలూకా, గూడూరుసబ్‌రిజిస్ట్రారుయిలాకా గూడూరు టవునులో రెస్పాండెంటు (జె. డి.) నకు హక్కు అనుభవంగల భూముల వివరం-

పట్టా నెం 1038, సర్వే నెం 910 రు, విస్తీర్ణము య 2-30 లు, (శేర 0.930 హెక్టార్లు) కాస్తు మాగాణి.

డి. హో. వాల్యు : రూ 1000-00
అమీనా వాల్యు : రూ 6900-00

—నాగాటి సుబ్బరామిరెడ్డి,
డి. హో. అడ్వకేటు




# జిల్లా వార్తలు ★★★

## వెంకటగిరి జయాపజయాలు

సమితి అవిశ్వాస పర్యవసానంగా పంచాయతీలలో చెలరేగిన అవిశ్వాసాలలో అపవర్గాలకు జయాపజయాలు కలగడం విశేషం.

దేవులవల్లి, దావలపల్లి సర్పంచ్‌ల మీద రాఘవరెడ్డి వెంకటస్వామిరెడ్డి వర్గీయులు అవిశ్వాసాలు ప్రతిపాదించారు. కాని ఈ రెండు సమావేశాలకు సభ్యులెవ్వరూ హాజరుకానికారణంగా, అవిశ్వాసాలు తుస్సుమన్నాయి. అంటే ఈ రెండిలో వెంకటస్వామిరెడ్డి వర్గం విజయం సాధించిందన్నమాట

అమంపు సర్పంచ్ శ్రీమతి గూడూరు రామమ్మ రాజాగారి వర్గీయురాలు. ఆమె మీద వెంకటస్వామిరెడ్డి వర్గం అవిశ్వాస తీర్మానంతెచ్చింది; విజయం పొందింది. 7 మంది సభ్యులకుగాను 6 మంది అవిశ్వాసానికి అనుకూలంగా ఓటుచేశారు. ఈ అవిశ్వాస సందర్భంలో 12 తేది గ్రామంలో 144 సెక్షన్ విధించబడింది. దీనినిబట్టి పరిస్థితి ఎంత వుద్రేకంగా వుండినది తెలుసుకోవచ్చు.

సమితి అవిశ్వాస తీర్మాన సమావేశంలో రాఘవరెడ్డి ప్రసంగాన్ని ఆయన ప్రత్యర్థులకూడా ప్రశంసిస్తున్నారు. ఎంతో నమ్రంగా, దీనంగా, వ్యతిరేకుల హృదయాలను చూరగొనేటట్లుగా, వారిని పశ్చాత్తాపపడచేవిధంగా వున్నదన్నారు. ఒకరిద్దరైతే రాఘవరెడ్డి మాటలకు కళ్ళు చెమర్చాయి అన్నారు. అటువంటివ్యక్తి అంత వ్యతిరేకతను ఎందుకు తెచ్చుకున్నాడో అర్థం కాదు. ఏమైనా రాఘవరెడ్డి నిష్కపటి; అయ్యో అనతగినవాడు కాదా?

గాంధేయుడు, సంఘ సేవకుడు, 72 ఏళ్ళ వృద్ధుడైన వెంకటగిరి వాసి శ్రీ అనపల్లి తులశయ్య 13 తేది దివంగతుడైనాడు.

## దొంగరవాణాలు

యాంటి స్మగ్లింగ్ డివై. ఎస్. పి. శ్రీ ఐ. యల్. ఆచార్య, ఎస్ ఐ శ్రీ వి రామ్మోహనరావు దొంగరవాణా లారీలు పట్టుకోవడంలో అగ్రగాములుగా వున్నారు. వారి పట్టుదలపట్టి పూర్తిగా యివ్వాలంటే మిగతా వార్తలన్నీ ముగించుకోవల్సిందే! అసలే దొంగరవాణా ఎంతతీరుగా సాగుతుందో తెలుసుకోడానికి మచ్చుకు కొన్ని వినండి–

జూన్ 12 తేది ఉదయం 90 బస్తాల అమోనియం సల్ఫేటు తో దిత్తూరునుంది నిడదవోలుకు రయ్యమనిపోతుండిన టి యస్. యు. 4199 లారీని సైదాపురం సమీపంలో ఆటకాయించారు. బిల్లులు గిల్లులు ఏమీలేవు. డ్రయివరు ఎక్ కృష్ణమూర్తిని, లారీని స్వాధీనం చేసుకున్నారు.

జూన్ 17 తేది పెద్దగావు దొరికింది. కవురాళ్ళపాళెంవద్దగ్గర రెండులారీలు పట్టుకున్నారు. ఎ. పి. కె. 8729 లో 130 బస్తాల మొలగొలుకులు కోవూరు తాలూకా ఆల్లాయపాళెంనుండి శింగరాయకొండకు, ఎ పి. యస్. 4594 లారీలో 130 బస్తాల ధాన్యం కైగుంటపాడునుండి ఒంగోలు తిల్లాకు చేరవేస్తుండినారు.

24 తేదికూడా మొలగొలుకుల కేసే! 13 బస్తాలు వేసుకపోతుండిన లారీని దులవపాడు-అల్లూరుకోడ్డు క్రాసింగువద్ద పట్టుకున్నారు.

28 తేది తెల్లవారి పెన్నాట్రిట్టికింద పోతుండిన ఎ. పి. యల్. 1681 లారీని ఆపిచూస్తే 110 బస్తాల ధాన్యం దొరికాయి. గుడ్లూరివారిపాళెంనుండి ఒంగోలుతిల్లాకు దాటవేస్తుండినారట. కాసేపటికి ఇంకొక లారీ–ఎ. పి. యఆ. 6597 – మొలగొలుకులు 130 బస్తాల్తో వెంకటరెడ్డిపాళెంనుంది ఒంగోలతిల్లాకు పోతుండింది.

29 తేది ఎ. పి. కె. 4617 లారీలో తలమందినుంది ఒంగోలుతిల్లా ఇప్పగుంటకు 130 బస్తాల మొలగొలుకులు రవాణా అపుతుంటే పట్టుకున్నారు.

ఎరువుల రవాణాకూడా జోరుగా సాగుతున్నట్టుంది. 1 తేది ఆత్మకూరు బస్టాండు సమీపంలో దాచివుంచిన 10 బస్తాల ఎరువులు పట్టుకున్నారు. ఒంగోలుజిల్లాకు చేరవెయ్యడానికి ప్రయత్నిస్తుండగా దొరికిపోయాయి. అవి ఒంగోలుజిల్లాకు చెందిన కావు నాగేశ్వరరావువట.

3 తేది ఎ. పి. కె 7174 లారీలో 15 బస్తాల అమోనియం సల్ఫేటు కొత్త లారీ పైర్లక్రింద దాక్కొని గుంటూరు జిల్లాకు వెళ్తుంటే వెంకటేశ్వరపురం వద్ద మానయాంటిస్మగ్లింగ్ స్క్వాయం చేతుల్లో పడింది.

లారీలేకాదు; ఎద్దుబండ్లను వదలడంలేదినా ఇదేకథ. 9 తేది అల్లూరు వైపునుండి కావలికి నాలుగు ఎద్దుబండ్లలో ధాన్యం దాటవేయబడ్తుండింది. బండివాళ్లను దబాయించేప్పటికి అల్లూరులో గోపాల్-రెడ్డి రైసు మిల్లునుండి వీగాల మంగమ్మ, అల్లూరు రమణయ్య బస్తాలువేసి పంపించారని చెప్పారు. ఒంగోలుజిల్లాపు చేరవేయడమట!

## ఏనిమం గ్యారంటీ. అసెంబ్లీలో వివరణ

విద్యుచ్ఛక్తి మినిమం గ్యారంటీ త్రోసివేతనుగూర్చి మన రాపూరు ఎం. ఎల్. ఎ. శ్రీ నువ్వుల వెంకటకృష్ణనాయుడు ప్రభృతులు తెచ్చిన సావధాన తీర్మానంమీద మంత్రి శ్రీ రాజారాం ఈ క్రింది వివరణ లిచ్చారు–

1972 – 73 సంవత్సరానికి రాష్ట్ర వ్యాప్తంగా మినిమం గ్యారంటీ త్రోసివేయబడింది. 1973-74 సంవత్సరంలోకూడా త్రోసివేయడాన్నిగూర్చి ఆలోచనలోవుంది. నిర్ణయం జరిగేలోగా బిల్లులు చెల్లించని కారణంగా డిస్‌కనెక్టు చెయ్యబడితే, అటువంటి వాటన్నిటికి కనెక్షన్లు ఇవ్వగలము.

లోగడ హెచ్చు హార్స్‌పవర్‌కు అగ్రిమెంటు యిచ్చివుంది, తక్కువ హార్స్‌పవర్ మోటార్లు నడుపుకొనేవారు, సూపర్ వైజర్లద్వారా డివిజనల్ ఇంజనీరుకు తెలుపుకుంటే, తక్కువ హార్స్‌పవర్‌కే మినిమం గ్యారంటీ వసూలు చేయబడుతుంది.

అక్రమకనెక్షన్ మినిమం గ్యారంటీ విషయంలో పరిస్థితి దక్కబడి కనెక్షన్లు యిచ్చేటప్పుడు సహాయం చేయడాన్నిగూర్చి ఆలోచించబడుతుంది- ఇవి మంత్రిగారి వివరణలు. హామీలు, రైతులు వీటిని గమనించి సహాయం పొందాలి.

## కోలగట్ల షష్టిపూర్తి

ఆత్మకూరు సమితి మాజీ అధ్యక్షుడు, వ్యవస్థక అధ్యక్షుని మామ, ఉదారుడు, సాజన్యుడు అయిన శ్రీ వంద్రూరు వెంకట సుబ్బారెడ్డిగారి షష్టిపూర్తి మహోత్సవం 6 తేది వైభవోపేతంగా జరిగింది. వెంకట సుబ్బారెడ్డిగారి విద్వత్ వివాహాలుకూడా అంతవైభవంగా జరగలేదేమోనని పించింది. ఆనం వెంకటరెడ్డి, సంజీవరెడ్డి, భక్తవత్సలు రెడ్డి, శ్రీహరినాయుడు ప్రభృతులంతా వచ్చారు. దొడ్ల కుటుంబీకులంతాకూడా హాజరయ్యారు. పాపియానాలతో చలువపందిట్లు నిర్మించారు; ఒక్కసారి 300 మంది భోంచేసేటట్లు వేదిళ్ళు ఏర్పాటు చేశారు; వచ్చిన పోషేతంగా విందుచేశారు. వేదసాదరు 'అన్నదానం' జరిగింది. ఈ వృత్తాన్ని పదిహేను వందలమంది తిలకించి, విద్రుగా భోంచేసి క్షేపారు; శతాయుష్మాభవ అని అక్షతలు చల్లారు. స్వాగతసత్కారాలన్నీ కృష్ణారెడ్డిగారివే.

---

## ఎరువులు

(3వ పేజీ కొరవ)

పంపకం ఏ విధంగా వుండేది నిష్పాక్షికంగా వ్రాయగలిగితే సంతోషిస్తాము.

---

## చిత్రజగత్

(6వ పేజీ కొరవ)

ఆయా సన్నివేశాలను ఆయన రక్తికట్టించగల ప్రజ్ఞవుంది.

శారద ఈ చిత్రంలో కల్లికూతురు వేషాలు వేయటమేగాక దివరికి మనుమరాలు వేషంకూడా వేసింది! ఈ చిత్రంలో ఆమెదే పైచేయి. ఆమునలివేషంలో కొంత ఓవర్‌చేసినా, మొత్తానికి బాగా చేసిందనే చెప్పాలి. రమేష్‌నాయుడు సంగీతం వెంగాలీ సంగీతంలా నడిచింది. కృష్ణపాత్ర దిన్నది. సత్యనారాయణ పాత్రను కావాలని దొప్పిగాదారు. స్త్రీలను ఆకర్షించే చిత్రం 'రాధమ్మపెళ్ళి'

---

## వాకాడుజ్యోతి

(3వ పేజీ కొరవ)

సింది. దిక్కులేని ఈ పసిపిల్లకాయల్ని ఎక్కడికి తరమమంటారు చెప్పండి? వారి జనులకేస్థానమంటేఇతరులేంకావాలి? ఏటా వాలుగుబిడ్డలు కావాలి–పిల్లందరికీ తిండి గుడ్డ చదువు యివ్వాలంటే. ప్రభుత్వం ఈ సంస్థలకు ప్రత్యేకమైన గుర్తింపిచ్చి అడ్‌హాక్ గ్రాంటు యివ్వవచ్చుగదా? ప్రభుత్వం తీసుకోదు; మమ్మల్ని చెయ్యనివ్వదు ఎట్లా బిళ్ళతో?–ఇదీ ఆయన ఆవేదన.

వీరమాచనేని జ్యోతి వెలిగించారు; అహూతులందరూ తలాయింత చమురు పోశారు. తర్వాత వీరమాచనేని, ఐ. ఎఆ., ఆర్. యల్. గార్లను నూతనవస్త్రాలతో సన్మానించారు కాటంరాజుగారి కృష్ణారెడ్డి.

ఆ పిమ్మట ఉపన్యాసాలు– శ్రీ ఆనం సంజీవరెడ్డి కాన్ట్రాక్టరీయాలు కలగా పులగంచేశాడు. రెండు జనరల్ ఎన్నికలలో జనార్దనరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థులను బలపరచి, ప్రత్యర్థుల పిటిషన్లు కుంభవృష్టికి గురయ్యాడు. సిద్దయ్యనాయుడు వెల్లాడు; రామచంద్రారెడ్డి పిటిషన్లు పెట్టాడు మొన్న కారదాంబ ఓడించి; ఫలితం కనబడుతూనేవుంది. జనసంఘంతో పొత్తిచేశాడు; పిటిషన్లు ఎదుర్కొన్నాడు. బతికే ఈ పిటిషన్లకు భయపడ వన్నేదని, ఈ బాస్టర్డ్‌ను పదలబల్దేవని, వైర్యవచనాలుకూడా పల్కాడు సంజీవరెడ్డి.

కాటంరాజుగారి కృష్ణారెడ్డి తనతల్లి జ్ఞాపకార్థం ప్రతిపీడూ ఒకర్ని సూటపదార్థతో సన్మానిస్తారట. ఈసారి ఆ సన్మానం భారత కళా కాలక్షేపంలో ఆకాశవాణిని ఆసక్తిదాయకం చేస్తున్న, శివంపోస్తున్న 'ఉషశ్రీ' కి ఇచ్చారు. తిక్కన పుట్టిన ఈ గడ్డమీద మీకు భారతం చెప్పడానికి సాహసించడంటూనే ఆ 'ఉషశ్రీ' రాయబారానంతరం కృష్ణుడు కర్ణుణ్ణి ఫ్లోర్ క్రాస్ చెయ్యమని (స్టేటు ఫిరాయించమని) ఎరలువేసి చేసిన ఉద్బోధను శ్రవణాపేయంగా చెప్పి, తిక్కన కర్ణుడినోట పల్కించిన సేవాధర్మం, మిత్రధర్మం, స్వామిధర్మం యుగాలు మారినా ఆచరణయోగ్యాలంటూ– అచ్చంగా రేడియోలో మాదిరే ఉపన్యసించాడు. ఆయన వాగ్ధార, భాషాశుద్ధి, భారతావగాహన ముగ్ధుల్నిచేశాయి.


వి. ఎస్. సన్మానానికి ముక్తసరిగా కృతజ్ఞత తెలియజేశారు. షష్టిపూర్తి సమయంలో ఏదైనా దానకార్యం చెయ్యమని ఆర్. ఎల్. రెడ్డికి జనార్దనరెడ్డి సూచిస్తే, ఆయన ఏమన్నాడో తెలుసా? ప్రస్తుత పరిస్థితుల్లో నెల్లూర్లో ఏదయినా చెయ్యాలంటే దేవుడే సహాయపడాలి–అట!

సత్కార్యాలు చేసేవారికే కష్టాలు వస్తాయి. విమర్శించడం, అర్జీలుపెట్టడం, ధిల్లీయాత్ర చేయడం, రాష్ట్ర ప్రభుత్వాన్నక్కడ ఉంచపరచడం (స్వానుభవం?) మనలోవున్న దౌర్భాగ్యం హాస్యాస్పదవిషయం ప్రభుత్వంవెంటనేఇలో దిందాలి అభియోగాలుంటే తక్షణమే స్టూలంగానైనా విచారించాలి; తగునిర్ణయం వెంటనే తీసుకోవాలి. కాటంరాజుగారి ప్రేరణను అర్థం చేసుకోగలను. వారు చేస్తున్న కృషిని అభినందిస్తున్నాను. ఈ సంస్థలకు పట్టిన గ్రహణం కొద్దికాలంలోనే తొలగిపోతుంది– అని హామీయిచ్చారు వీరమాచనేనివారు.

కాటంరాజుగారు కాంగ్రెసును వ్యతిరేకించడం ప్రస్తావించి, విశ్వామిత్రుడు మేనకను చూచి క్షణంవినంతమాత్రాన అయిన రుషిత్వం పోలేదని చొల్కుకున్నాడు. కాగుంటికదూ!

పార్లమెంటు సభ్యులు శ్రీ డి కామాక్షయ్యనుకూడా కాటంరాజుగారు సన్మానించారు. ఈ. కామాక్షయ్యగారి వర్గీరాలుకూడా ప్రసంగించారు.

---



వాకాడు సంస్థల జ్యోతి దినోత్సవానికి విచ్చేసిన పినిసి అధ్యక్షుడు వీరమాచనేని వెంకటనారాయణకు హార్దికంగా స్వాగతం చెప్తున్న పద్మశ్రీ కాటంరాజుగారి కృష్ణారెడ్డి. మధ్యన రాజ్యసభ సభ్యుడు జనార్దనరెడ్డి, ప్రక్కన ఈపూరు కమారస్వామిరెడ్డి గారలకూడా వున్నారు.


## విద్యానగర్ రోటరీ

## ఉచిత నేత్ర శిబిరం

అగస్టు 7 నుండి 9 తేది వరకు పరీక్షలు,
10, 11 తేదులలో ఆపరేషన్లు జరుపబడును.

## పద్మశ్రీ డాక్టర్ శివారెడ్డి

పర్యవేక్షణలో

విద్యానగర్ కళాశాల భవనాలలో నిర్వహింపబడును.

రోగులకు ఉచిత పరీక్ష

* ఉచిత చికిత్స
* ఉచిత పడక, భోజనవసతి
* ఉచితంగా మందులు
* ఉచితంగా కంటి అద్దాలు
* రోగితోవచ్చిన ఒక వ్యక్తికిమాత్రం భోజనవసతి కల్పించబడును.

ఈ మహదవకాశాన్ని అత్యధికసంఖ్యాక ప్రజలు వినియోగించుకోవలసిందిగా కోరిక

– రోటరీ ఐ క్యాంప్ కమిటీ.


Edited, Printed and Published by N. Sree Ramulu at The Zamin Ryot Press, 170, Thirumalainayari Street, Nellore, A. P.